ఈరోజు

# తెలంగాణ

ప్రజల ఆయుధం..



**విలేకరులు కావలెను**

ఈరోజు తెలంగాణ పేపర్లో పనిచేయుటకు విలేకరులు కావలెను. మండల. జిల్లా. వారీగా కావాలి ఆసక్తిగలవారు నెంబర్కు ఫోన్ చేయగలరు

ఫోన్ నెంబర్ : 8008836669



పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : టి రామకృష్ణ సంపుటి : 01 సంచిక : 140 సోమవారం 09-6-2025


# కొలువుదీరిన కొత్త మంత్రులు

హైదరాబాద్: రాష్ట్రంలో కేబినెట్ విస్తరణ జరిగింది. ఆదివారం రాజ్‌భవన్‌లో నూత న మంత్రులుగా జి.వివేక్, అడ్లూరి లక్ష్మణ్ కుమా ర్, వాకిటి శ్రీహరి ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వారితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు పలువురు మంత్రులు, శా సన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పలువురు ఎమ్మెల్యేలు, ఇతర అధికారులు పాల్గొన్నారు. మంత్రివర్గ విస్తరణలో కాంగ్రెస్ అధిష్ఠానం సామాజిక న్యాయాన్ని పరిగణనలోకి తీసుకుని నూతన మంత్రులను ఎంపిక చేసింది. దీనిలో భాగంగా నే ఎస్సీల నుంచి వివేక్ (మాల), అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ (మాదిగ), బీసీల నుంచి వి.శ్రీహరి ముదిరాజ్‌కు అవకాశం కల్పించారు. కాగా ఈ సారి మంత్రివర్గ విస్తరణలో సుదర్శన్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలకు చోటు దక్కుతుందని ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. అయితే ప్రస్తుతానికి ఎస్సీ, బీసీలకు మాత్రమే అవకాశం ఇవ్వాలని అధిష్టానం సూచించినట్లు తెలిసింది.

2







- హాజరైన సిఎం రేవంత్‌రెడ్డి, స్పీకర్ ప్రసాద్‌కుమార్, మండలి చైర్మన్ గుత్తా, మంత్రులు, ఎంఎల్‌ఎలు
- విస్తరణలో మాల, మాదిగ, బిసి వర్గాలకు చోటు
- నేడు శాఖల కేటాయింపు?
- వివేక్‌కు విద్యాశాఖ, శ్రీహరి, లక్ష్మణ్ కుమార్‌లకు బిసి, ఎస్‌సి సంక్షేమ శాఖలు అప్పగించే అవకాశం



## మాగంటి గోపీనాథ్‌కు కన్నీటి వీడ్కోలు

- గుండెపోటుతో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున
- కన్నుమూసిన జూబ్లీహిల్స్ ఎంఎల్‌ఎ ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు సిఎం రేవంత్, పలువురు మంత్రుల నివాళి మాగంటి
- భౌతికకాయాన్ని చూసి విలపించిన కెసిఆర్ పాడె మోసిన కెటిఆర్, హరీశ్‌రావు గోపీనాథ్ మృతి పట్ల చంద్రబాబు సహా ప్రముఖుల సంతాపం

**హైదరాబాద్ :** బిఆర్ఎస్ పార్టీకి చెందిన జూబ్లీహిల్స్ ఎంఎల్ఎ మాగంటి గోపీనాథ్(62) కన్నుమూశారు. గత మూడు రో జులుగా గచ్చిబౌలిలోని ఎఐజి ఆసుపత్రిలో ఆయన తీవ్ర అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. ఈ నెల 5న ఇంట్లో ఉన్న సమయంలో ఆయనకు తీవ్రమైన గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షిం చి, ఆయన కార్డియాక్ అరెస్ట్‌కు గురైనట్లు నిర్ధారించారు. వెంటనే సిపిఆర్ చేయడంతో గుండె స్పందించింది. అనంతరం నాడీ, రక్తపోటు సా ధారణ స్థితికి రావడంతో ఐసియులో వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించారు.అయితే, మా గంటి గోపీనాథ్ గత కొంతకాలంగా కిడ్నీ సం బంధిత సమస్యలతో కూడా పోరాడుతున్నారు. గుండెపోటుతో మూడు రోజులుగా చికిత్స పొందుతున్నప్పటికీ,ఆరోగ్యం విషమించడంతో

మిగితా 2లో

## బుజ్జగింపుల పర్వం

### - రగిలిపోతున్న రాజగోపాల్‌రెడ్డి

- మంత్రి పదవులు దక్కని ఆశావహుల అలక సుదరన్‌రెడ్డి, మల్‌రెడ్డి వద్దకు కాంగ్రెస్ అగ్రనేతలు పార్టీ పెద్దలను కలిసేందుకు కోమటిరెడ్డి
- రాజగోపాల్‌రెడ్డి, ప్రేమ్‌సాగర్‌రావు నిరాకరణ, ఫోన్లు స్విచ్చాఫ్ మంత్రి పదవి దక్కకపోవడంతో అజ్ఞాతంలోకి మునుగోడుఎంఎల్‌ఎ తదుపరి అడుగులపై ఉత్కంఠ

2లో




## మరోసారి భగ్గుమన్న మణిపూర్



2

## ఆరు వేలు దాటిన కరోనా కేసులు - 65కి చేరిన మరణాలు



2



## కాళేశ్వరం కమిషన్ దగ్గరికి నేను దోషిగా కాదు సాక్షిగా వెళ్లాను :ఈటల

**కాళేశ్వరం :** కాళేశ్వరం ప్రాజెక్టు కమిషన్ వద్దకు తాను దోషిగా వెళ్లలేదని, సాక్షిగానే వెళ్లానని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. ఆ సమయంలో ఆర్థిక మంత్రిగా ఉన్నావంట కదా నువ్వు తప్పకుండా కమిషన్ ముందుకు సాక్షిగా రావాలని అన్నారని తెలిపారు. నేను తప్పకుండా వస్తాను, మా పార్టీ, కమిషన్ మీద నమ్మకం ఉన్న పార్టీ అని చెప్పి వెళ్లాను, తప్పు చేసిన వారికి శిక్ష పడాలి అనే కోరుకునే పార్టీ మాదని అన్నారు. ఆదివారం జరిగిన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యశాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈటల రాజేందర్ మాట్లాడుతూ మోడీ నాయకత్వంలో ఎక్కడ వెతికినా ఒక్క స్కాం కూడా కనపడదని అన్నారు. కాంగ్రెస్ అంటేనే దొంగల పార్టీ అన్న ఈటల సొంత మంత్రులే జైలుకు పోయారని తెలిపారు. 50 లక్షల ప్రజలు, 30 లక్షల ఓట్లు కలిగిన జిల్లా మన మల్కాజ్గిరి జిల్లాలో తనను అత్యధిక మెజారిటీతో కూడా గెలిపించింది మీరేనని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ వాళ్లు మన మీద దాడి చేస్తారు, ఈ దాడులను తిప్పి కొట్టే సత్తా మీకే ఉండాలని కార్యకర్తలు, నాయకులను ఉద్దేశించి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అనేక తప్పులు, ఎన్నో డీవియేషన్ జరిగాయని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తుంది, నీకు నీతి నిజాయితీ ఉంటే కమిషన్ రిపోర్ట్‌ను బయట పెట్టాలని, మీకు చేతకాకపోతే సిబిఐకి అప్పగించండి దోషులకు శిక్ష పడేలా చేస్తామని పేర్కొన్నారు. ఇప్పుడున్న కమిషన్‌ను ఆరుసార్లు పొడిగించారు, ఈ పరిస్థితుల్లో దోషులను బయట పెట్టకపోతే మీకు

మిగితా 2లో

## తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో ఎన్‌డిఏ ప్రభుత్వాలు వస్తాయి: అమిత్ షా




**తమిళనాడు :** తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో జరిగే 2026 అసెంబ్లీ ఎన్నికల్లో ఆ రాష్ట్రాల్లో ఎన్‌డిఏ ప్రభుత్వాలు అధికారంలోకి వస్తాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆదివారం అన్నారు. ఆయన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ మదురై 'పరివర్తన' నగరంగా కీర్తించారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి, ఎఐఎడిఎంకె కలిసి ఎన్‌డిఏ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తాయన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. తమిళనాడులోనే కాదు

మిగితా 2లో

# కొలువుదీరిన కొత్త మంత్రులు

కొత్త మంత్రులతో పాటు శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా రామచంద్రునాయక్‌ను అ ధిష్టానం ఎంపిక చేసింది. మంత్రి వర్గ విస్తరణలో కాంగ్రెస్ సోషల్ ఇంజనీరింగ్ ఫార్ములాను అనుసరించింది. కొత్తగా ముగ్గురికి మంత్రివర్గంలో స్థా నం కల్పించారు. ఎస్సీ మాల, ఎస్సీ మాదిగ, బీసీ ముదిరాజ్ కులం నుంచి ఒక్కొక్కరికి ఛాన్స్ ఇచ్చా రు. కాంగ్రెస్ నుంచి 15మంది ఎస్సి ఎమ్మెల్యేలు విజయం సాధించగా కొత్తగా అవకాశంఇచ్చిన వారితో కలుపుకుని నలుగురు ఉన్నారు. ఇప్పటికే మాల కమ్యూనిటీ నుంచి భట్టి విక్రమార్క, మాదిగ సామాజిక వర్గం నుంచి దామోదర రాజనరసింహ ఉండగా కొత్తగా వివేక్ వెంకటస్వామి (మాల) అ డ్లూరి లక్ష్మణ్‌కు అవకాశం కల్పించారు. కాంగ్రెస్ పార్టీ నుం చి ఏడుగురు బీసీ ఎమ్మెల్యేలు గెలవగా ప్రస్తుతం ఇద్దరు బీసీ మంత్రులుగా ఉన్నారు. కొత్తగా ముదిరాజ్ వర్గానికి చెం దిన వాకిటి శ్రీహరికి మంత్రి వర్గంలో చోటు కల్పించడంలో బిసిల సంఖ్య మూడుకు చేరింది. ఎస్టిల విషయానికొస్తే ఇప్పటి ఆదివాసీల సామాజిక వర్గానికి చెందిన సీతక్క మంత్రిగా కొనసాగుతున్నారు. లంబాడీల కు అవకాశం కల్పించకపోవడంతో వారిని సంతృ ప్తి పరిచే విధంగా రామచంద్రు నాయక్ కు డిప్యూటీ స్పీకర్ గా అవకాశం ఇవ్వనున్నారు. కొత్తగా మంత్రిగా విస్తరణలో రెడ్డి కమ్యూనిటీకి ఛాన్స్ ఇవ్వలేదు. ఇప్పటికే ఆ సామాజిక వర్గం నుంచి ముగ్గురు మంత్రులుగా ఉన్నారు.

**కొత్త మంత్రులకు నేడు శాఖల కేటాయింపు..** మంత్రివర్గంలో కొత్తగా చేరిన మంత్రులకు సోమవారం శాఖలను కేటాయించను న్నట్లు సమాచారం. కొత్త మంత్రులకు ఏ శాఖలు కేటాయిస్తారనే చర్చ జోరందుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గర ఉన్న శాఖలే వీరికి కేటాయిస్తారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. కాగా గడ్డం వివేక్ వెంకటస్వామికి విద్యాశాఖ, వాకిటి శ్రీహరికి బీసీ సంక్షేమ శాఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు సాంఘీక సంక్షేమ శాఖ ఇస్తారని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఆదివారం సెలవు కావడంతో సోమవారం శాఖల కేటాయింపుపై ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది. ప్రస్తుతం సీఎం దగ్గర హోంశాఖ, మున్సిపల్, విద్య, మైనారిటీ శాఖలు ఉన్నాయి. అయితే వీటిలో ఏవి ఎవరికి ఇవ్వనున్నారనే విషయం సోమవారం తేలనుంది.

# మరోసారి భగ్గుమన్న మణిపూర్

**మణిపూర్ :** ఆదివారం మరో సారి భగ్గుమంది. తెగల మధ్య ఇన్నాళ్ల సంకుల సమరం మరింత అరాచకానికి దారితీసింది. మైతీ తెగ నాయకుడు అరంబాయ్ టెన్గోల్ (ఎటి) వర్గం నాయకుడు కన్నన్‌సింగ్ అరెస్టు తరువాత నిరసనలు చెలరేగాయి. ఈ దశలోనే నిరసనకారులు తమ వంటిపై పెట్రోలు పోసుకుని , ఆత్మాహుతికి పాల్పడుతామని బెదిరించిన ఘటనల వీడియోలు ఇప్పుడు మణిపూర్ అంతటా ప్రచారంలోకి వచ్చాయి. పరిస్థితిని చక్కదిద్దేందుకు అధికార యంత్రాంగం తక్షణ చర్యలు చేపట్టింది. ఇంఫాల్ లోయ ప్రాంతంలోని ఐదు జిల్లాల్లో వెంటనే ఇంటర్నెట్ సౌకర్యం నిలిపివేశారు. వదంతులు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. భద్రతా బలగాలు పలు చోట్ల పహారా సాగిస్తున్నాయి. జిల్లాల్లో నిషేధాజ్ఞలు వెలువరించారు. శనివారం రాత్రి మైతీ తెగ నేతను పోలీసులు అరెస్టు చేసి తీసుకువెళ్లారు. విషయం సామాజిక మాధ్యమాల ద్వారా తెలియగానే ఆయన అభిమానులు పెద్ద ఎత్తున వీధులలోకి వచ్చారు.

కొన్ని ప్రాంతాలలో నల్లటి దుస్తులు వేసుకున్న నిరసనకారులు తమను తాము కాల్చుకుంటామని బెదిరించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. తమ నేతను విడిచిపెట్టాలని నిరసనకారులు పోలీసులతో తలపడ్డారు.

ఈ దశలో ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. పలు చోట్ల తెగల నడుమ ఘర్షణలు చోటుచేసుకుం టున్నట్లు అనధికారిక వార్తలు వెలువడ్డాయి. తమ ముందు కన్పించిన ప్రభుత్వ సిబ్బందితో నిరసనకారులు ఘర్షణలకు దిగారు. దీనితో వీరిని అదుపులో పెట్టడం సమస్య అయింది. భద్రతా బలగాలతోనే నిరసనకారులు తలపడిన వార్తలతో ఉద్రిక్తతలు రాజుకున్నాయి. ఇంఫాల్‌లో పరిస్థితి దిగజారింది. ఓ గుంపు ఖురాయ్ లాంలంగ్ ప్రాంతంలో ఓ బస్సుకు నిప్పు అంటించింది. రాజ్‌భవన్‌కు అతి సమీపంలోనే ఈ ఘటన జరిగింది. అల్లరిమూకలను చెదరగొట్టేందుకు భద్రతా బలగాలు శ్రమించాల్సి వచ్చింది. పలుసార్లు భాష్పవాయువు ప్రయోగించారు. కొన్ని ప్రాంతాలలో అల్లరిమూకలు కాల్పులు జరిపిన ఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. అయితే వీటిపై అధికారులు ఎటువంటి ప్రకటన వెలువరించలేదు.

**ఇప్పటి ఘర్షణలకు మూలం ఇదే...** 2023 మణిపూర్ ఘర్షణలకు సంబంధించి పలు నేర కార్యకలాపాలకు పాల్పడినందుకు మైతీ తెగ నేత , కన్నన్‌సింగ్ అరెస్టు ఇప్పటి ఘర్షణలకు దారితీసింది. ఆయనను శనివారం స్థానిక ఎయిర్‌పోర్టులో అదుపులోకి తీసుకున్నారు. దీనితో అక్కడికి ఆయన మద్దతు దార్లు చేరుకున్నారు. ఎయిర్‌పోర్టు ప్రధాన ద్వారం వద్ద గుమికూడారు. తమ నేతను రాష్ట్రం నుంచి తరలించకుండా అడ్డుకునేందుకు యత్నించారు. కన్నన్‌సింగ్ అక్రమ కార్యకలాపాలపై పలు కేసులు ఉన్నందున సిబిఐ అరెస్టు చేసిందని అధికారులు తెలిపారు. నిరసనకారుల కన్నుగప్పి ఏదో విధంగా కన్నన్‌ను ఇంఫాల్ నుంచి గువహతికి తరలించారు, సంబంధిత కోర్టులో హాజరుపరుస్తారని వివరించారు. ఘర్షణల తరువాత పలువురిని అరెస్టు చేశారు. వారి నుంచి పెద్ద ఎత్తున మారణాయుధాలు , కత్తులు కటార్లు స్వాధీనం చేసుకున్నారని అధికారులు ప్రకటించారు. కాగా ఉద్రిక్త ప్రాంతాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సాధ్యమైనంత వరకూఇండ్లలోనే ఉండాలని హెచ్చరించారు..

# మాగంటి గోపీనాథ్‌కు కన్నీటి వీడ్కోలు

ఆదివారం ఉదయం 5:45 గంటల ప్రాం తంలో తుదిశ్వాస విడిచారని వైద్యులు తెలిపా రు. మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణం పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతితో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆదివారం ఉదయం ఏఐజి హాస్పిటల్ నుంచి మాగంటి గోపీనాథ్ పార్థివ దేహాన్ని మాదాపూర్ కావూరి హిల్స్‌లోని ఆయన నివాసానికి తరలించారు.

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు ఆస్పత్రికి చేరుకుని గోపీనాథ్ భౌతికకాయాన్ని అక్కడి నుంచి తరలించే ఏర్పాట్లు చేశారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నేతలతో పాటు వివిధ పార్టీలకు చెందిన నేతలు పెద్ద ఎత్తున మాగంటి నివాసానికి తరలివెళ్లారు.

**మూడుసార్లు ఎంఎల్ఏగా..** తెలుగుదేశం వ్యవస్థాపకుడు ఎన్‌టిఆర్ స్ఫూర్తితో మాగంటి గోపీనాథ్ 1982లో టిడిపిలో చేరారు. 1985లో హైదరాబాద్ నగర తెలుగు యువత అధ్యక్షుడిగా ఎంపికయ్యారు. ఎన్‌టిఆర్ స్వయంగా ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. 2014లో తొలిసారి టిడిపి నుంచి ఎంఎల్ఏగా గెలుపొందారు. ఆ తర్వాత 2018లో టిఆర్ఎస్(ప్రస్తుతం బిఆర్ఎస్)లో చేరారు. ఆ ఏడాది జరిగిన ఎన్నికల్లోనూ విజయం సాధించారు. అనంతరం 2023లో జరిగిన ఎన్నికల్లోనూ గెలిచారు. మాగంటి గోపీనాథ్ వరుసగా మూడుసార్లు ఎంఎల్ఏగా ఆయన గెలుపొందారు. 2022లో బిఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగానూ మాగంటి గోపీనాథ్ పనిచేశారు.

**అధికారిక లాంఛనాలతో మాగంటి అంత్యక్రియలు**

జూబ్లీహిల్స్ ఎంఎల్ఎ మాగంటి గోపీనాథ్ అంతిమ సంస్కారాలు కన్నీటి వీడ్కోలు నడుమ జరిగాయి. ఆదివారం మధ్యాహ్నం జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో ప్రభుత్వ అధికారిక లాంఛనాల మధ్య మాగంటి అంత్యక్రియలు నిర్వహించారు. మాదాపూర్‌లోని నివాసం నుంచి మొదలైన మాగంటి అంతిమయాత్రలో కెటిఆర్, హరీష్ రావు కలిసి పాడె మోసారు. పోలీసులు మాగంటి భౌతికకాయానికి గౌరవ వందనం సమర్పించారు. గాల్లోకి మూడు రౌండ్లు కాల్పులు జరిపి అధికారిక లాంఛనాలను పూర్తి చేశారు. మహా ప్రస్థానంలో జరిగిన అంత్యక్రియల్లో కెటిఆర్‌తో పాటు బిఆర్ఎస్ పార్టీ ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలు, కార్పొరేటర్లు, ముఖ్య నేతలు, కార్యకర్తలు, మాగంటి అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు తుది నివాళులర్పించారు.

**నివాళులు అర్పించిన సిఎం రేవంత్‌రెడ్డి**

జూబ్లీహిల్స్ శాసనసభ్యుడు మాగంటి గోపీనాథ్ మృతి పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మాగంటి భౌతిక కాయానికి సిఎం రేవంత్‌రెడ్డి పూలమాల వేసి అంజలి ఘటించారు. మాగంటి నివాసానికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి నివాళులు అర్పించి, కుటుంబసభ్యులను పరామర్శించారు. గోపీనాథ్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వర్‌రావులతో పాటు పలువురు ఎంఎల్ఎలు, ప్రజాప్రతినిధులు మాగంటి నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# కాళేశ్వరం కమిషన్ దగ్గరికి నేను దోషిగా కాదు సాక్షిగా వెళ్లాను : ఈటల

శిక్ష తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. 2021లో తాను టిఆర్ఎస్ పార్టీ నుంచి బయటకు వచ్చాను అని అంటున్నారు కానీ నన్ను మెడ పెట్టుకొని కేసీఆర్ బయటకు గెంటాడని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా కష్ట కాలంలో పరపతి మించి తాను సర్వీస్ చేసిన విషయం గుర్తు తెచ్చుకోవాలని కోరారు. ఒకటే రాత్రిలో తాను దొంగ ఎలా అయ్యానో కూడా చెప్పాలని డిమాండ్ చేశారు. హైడ్రా, మూసి పేరుతో ఇల్లు కూలగొడతా ఉంటే మూడు నెలలపాటు బస్తీల వెంట తిరిగి వారి ఆవేదన విన్నామని తెలిపారు. నల్ల చెరువులో బుచ్చమ్మ సూసైడ్ చేసుకున్న తర్వాత ప్రజలకు ఏం జరుగుతుందో అర్థమైందని తెలిపారు. హైడ్రా, మూసి, లగచర్లలాంటి ఘటనలతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ధ్వజమెత్తారు.

**నిజాయితీతో నిబద్ధతతో ఉన్న పార్టీ మాది**

నిజాయితీతో, నిబద్ధతతో ఉన్న పార్టీ తమదని, ప్రతిపక్షంలో ఉన్న పార్టీగా ప్రజల పక్షాన నిలబడి వారికి తోడుగా ఉంటూ వారికోసం పోరాటం చేస్తుందని ఈటల తెలిపారు. ఆ పార్టీని చూశాం ఈ పార్టీని చూశాం రాబోయే కాలంలో మాకు కావలసింది భారతీయ జనతా పార్టీ అని ప్రజలు అంటున్నారు.

11వ ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత దేశం నాలుగో ఆర్థిక వ్యవస్థగా ఎదిగేలా మోడీ చేశారని తెలిపారు. రాబోయే కాలంలో మూడవ ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందనే నమ్మకం తనకు ఉందని తెలిపారు. ప్రజలకు అవసరమైన పని ఏదైనా ఉంటే నాట్ పాసిబుల్ అనేది మన డిక్షనరీలో ఉండొద్దు, మనం ఎప్పుడు వారికి అందుబాటులో ఉండాలని సూచించారు.

నా డివిజన్ అధ్యక్షుడు నార్త్‌లో ఒక ఎమ్మెల్యే కంటే ఎక్కువ అని అన్నారు. వారు 24 గంటలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండకపోతే ఆ డివిజన్‌లో పార్టీ వృద్ధి చెందడానికి ఆస్కారం లేదని అన్నారు. గుర్తుపెట్టుకోండి ఎప్పుడు మనం నిప్పులాగా ఉండాలి సందర్భం వస్తే మాత్రం పులిబిడ్డ లాగా మాట్లాడాలని బిజెపి కార్యకర్తలకు ఈటల హితబోధ చేశారు.

# వర్షాకాలంలో కూడా రాగి జావను తాగాల్సిందే.. ఎందుకో తెలిస్తే కచ్చితంగా తాగుతారు..!

రాగి జావను తాగడం వల్ల ఎన్ని అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. రాగి జావ శరీరానికి చలువ చేస్తుంది. శరీరంలోని వేడిని తగ్గిస్తుంది. అందుకనే రాగి జావను వేసవిలో తాగాలని వైద్యులు చెబుతుంటారు. అయితే వేసవి ముగియగానే రాగి జావను తాగడం మానేస్తారు. కానీ దీన్ని సీజన్లతో సంబంధం లేకుండా ఏ సీజన్‌లో అయినా తాగవచ్చు అని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా రాగి జావను వర్షాకాలంలో కచ్చితంగా తాగాలని వారు అంటున్నారు. వర్షాకాల ంలోనూ రాగి జావను తాగితే అనేక లాభాలను పొందవచ్చని వారు చెబుతున్నారు. వర్షాకాలంలో మన జీర్ణ వ్యవస్థ పనితీరు మందగిస్తుంది. గాలిలో ఉండే తేమ కారణంగా మన మెటబాలిజం తగ్గుతుంది. కానీ ఈ సమయంలో రాగి జావను తాగడం ఎంతో మేలు చేస్తుంది. రాగి జావను తాగితే సులభంగా జీర్ణం అవడమే కాదు జీర్ణ వ్యవస్థ పనితీరును సరిచేస్తుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. మలబద్దకాన్ని తగ్గిస్తుంది.

**జీర్ణ సమస్యలకు..**

వర్షాకాలంలో విరేచనాల సమస్య చాలా మందికి వస్తుంటుంది. ఇందుకు అనేక కారణాలు ఉంటాయి. అయితే రాగి జావను తాగితే జీర్ణ వ్యవస్థలో ఉండే బ్యాక్టీరియా, వైరస్, ఇతర క్రిములు నశిస్తాయి. డయేరియాకు కారణం అయ్యే క్రిములు నాశనం అవుతాయి. దీంతో విరేచనాలు తగ్గుతాయి. వర్షాకాంలో చాలా మందికి దగ్గు, జలుబు, జ్వరం వంటి సమస్యలు తరచూ వస్తుంటాయి. చిన్నారులు అయితే తరచూ అనారోగ్యాల బారిన పడుతుంటారు. కానీ రాగి జావను తాగుతుంటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. అనారోగ్య సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. రాగుల్లో అనేక రకాల విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను బలంగా మారుస్తాయి. దీంతో రోగాలు, ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. కనుక వర్షాకాలంలోనూ కచ్చితంగా రాగి జావను తాగాల్సి ఉంటుంది.

**ఎముకల దృఢత్వానికి..**

రాగుల్లో క్యాల్షియం అధికంగా ఉంటుంది. ఇది ఎముకలను దృఢంగా మార్చి, ఆరోగ్యంగా ఉంచుతుంది. విరిగిన ఎముకలు ఉన్నవారు రాగి జావను తాగుతుంటే అవి త్వరగా అతుక్కుంటాయి.



రాగుల్లో ఉండే ఐరన్ రక్తహీనతను తగ్గిస్తుంది. రక్తం వృద్ధి చెందేలా చేస్తుంది. రాగుల్లో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మలబద్దకాన్ని తగ్గిస్తుంది. రాగుల్లో యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగానే ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకోవచ్చు. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. రాగుల గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ చాలా తక్కువగా ఉంటుంది. కనుక రాగి జావను తాగితే షుగర్ లెవల్స్ పెరగవు. పైగా రాగుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ షుగర్ లెవల్స్‌ను తగ్గేందుకు దోహదం చేస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు కచ్చితంగా రాగి జావను తాగుతుండాలి.

**ఇలా తయారు చేయాలి..**

రాగి జావను తయారు చేయడం చాలా తేలికే. చాలా మంది రాగులతో పిండి చేసి దాంతో రాగి జావను తయారు చేస్తారు. కానీ రాగులను మొలకెత్తించి ఎండబెట్టాలి. అనంతరం వాటిని పిండిలా మార్చాలి. అప్పుడు దాంతో రాగి జావను తయారు చేయాలి. ఇలా రాగులను మొలకెత్తించి వాటితో రాగి జావను తయారు చేసి తాగితే ఇంకా ఎక్కువ పోషకాలు లభిస్తాయి. రాగి జావలో మజ్జిగ లేదా పెరుగు కలిపి తాగవచ్చు. దీన్ని రోజూ ఉదయం తాగితే మంచిది. రోజంతటికీ కావల్సిన శక్తి లభిస్తుంది. రోజంతా శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. నీరసం, అలసట ఉండవు. డీహైడ్రేషన్ బారిన పడకుండా రక్షిస్తాయి. శరీరంలోని ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. ఎంత పనిచేసినా అలసట అనేది ఉండదు. ఈ విధంగా రాగి జావను తయారు చేసి తాగుతుంటే అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చు.

# బుజ్జగింపుల పర్వం

**హైదరాబాద్:** మంత్రివర్గ విస్తరణ అధికార కాంగ్రెస్ పార్టీలో చిచ్చురేపింది. మంత్రి పదవులు ఆశించి భంగపడిన నేతలను తీవ్ర అసంతృప్తికి గురి చేసింది. తమకు మంత్రిపదవులు ఇస్తామని అనేక సందర్భాలలో ఇచ్చిన హామీని అధిష్ఠానం నిలబెట్టుకోలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేసారు. పార్టీపై అలకవహించి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖం చాటేసారు. విస్తరణలో మంత్రి పదవి ఖాయమని చివరి దికా నమ్మించి తనను మోసం చేసారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పి. సుదర్శన్‌రెడ్డి ఏకంగా రాజీనామాకు సిద్ధపడ్డారు. అలాగే మంత్రి పదవి ఆశించి భంగపడిన ఉమ్మడి నల్లగొండ జిల్లా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు పార్టీ పెద్దలను కలువడానికి నిరాకరించి తమ ఫోన్లను స్విచ్ ఆఫ్ చేసుకున్నారు.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తనకు మంత్రి పదవి ఇవ్వకుంటే రాజీనామా చేస్తానని ఇదివరకే హెచ్చరించిన నేపథ్యంలో తన నిర్ణయాన్ని ప్రకటించడానికి ప్రెస్‌మీట్ కూడా ఏర్పాటు చేసారు. మంత్రివర్గ విస్తరణ పార్టీలో అసమ్మతి సెగలు రేగడంతో అధిష్టానం వెంటనే అప్రమత్తం అయింది.ఒకవైపు రాజ్‌భవన్‌లో మంత్రివర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం కొనసాగుతుండగానే మరోవైపు పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ముఖ్యమంత్రి రాజకీయ సలుహాదారు వేం నరేందర్‌రెడ్డి హుటాహుటిని రాజీనామాకు సిద్ధపడిన సుదర్శన్‌రెడ్డి ఇంటికి వెళ్లి బుజ్జగించారు. మంత్రివర్గంలో ఇంకా మూడు ఖాళీలు ఉం డటంతో మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కోటాలో మలి విడత విస్తరణలో తప్పకుండా అవకాశం కల్పిస్తామని, ఇది పార్టీ పెద్దలు ఇచ్చిన మాట గా సుదర్శన్‌రెడ్డికి నచ్చజెప్పారు. దీంతో సుదర్శన్‌రెడ్డి చల్లబడ్డారు.

అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉంటానని హామీ ఇవ్వడంతో అక్కడి నుంచి వారు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ప్రేమ్‌సాగర్‌రావు ఇళ్లకు కూడా వెళ్లిందుకు ప్రయత్నించారు. అయితే వారు తమ ఫోన్ల స్విచ్ చేసుకోవడంతో ఆ ప్రయత్నాలను విరమించుకున్నారు. కాగా అంతకుముందు మంత్రివర్గంలో అవకాశం లభించిన వివేక్ వెంకటస్వామి కూడా తన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని ఆహ్వానించడానికి వారి ఇంటికి వెళ్లగా ఆయన ఇంట్లో లేరని సమాధానం చెప్పినట్టు తెలిసింది. తమను కలువడానికి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ప్రేమ్‌సాగర్‌రావు నిరాకరించడంతో వారికి సన్నితంగా ఉండే మంత్రుల ద్వారా బుజ్జగింపు ప్రయత్నాలు చేస్తోన్నట్టు తెలిసింది. ఇలా ఉండగా తనకు మంత్రి పదవి ఇవ్వకపోతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ముందుగానే ప్రకటించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తన నిర్ణయాన్ని ప్రకటించడానికి ఆదివారం సాయంత్రం 5 గంటలకు ప్రెస్‌మీట్ ఏర్పా టు చేసినట్టు ప్రకటించారు.

దీంతో మీనాక్షి నటరాజన్, మహేశ్‌కుమార్‌గౌడ్ తాము ఇద్ద రం మీ ఇంటికి వచ్చి మాట్లాడే వరకు ఏ నిర్ణ యం తీసుకోవద్దని కోరడంతో ఆయన తన ప్రెస్‌మీట్ రద్దు చేసుకున్నారు. వీరు హామీ ఇచ్చినట్టుగానే సాయంత్రం మల్‌రెడ్డి రంగారెడ్డి ఇంటికి మీనాక్షినటరాజన్, మహేశ్‌కుమార్ గౌడ్ వెళ్లి బుజ్జగించడంతో ఆయన కూ డా చల్లబడినట్టు పార్టీ వర్గాల సమాచారం.

# ఆరు వేలు దాటిన కరోనా కేసులు - 65కి చేరిన మరణాలు

**న్యూఢిల్లీ:** దేశంలో కొవిడ్ వ్యాప్తి రోజురోజుకీ పెరుగుతోంది. తాజాగా ఈ వైరస్ బారిన పడినవారి సంఖ్య ఆరు వేలు దాటింది. ఇప్పటి వరకు కొవిడ్‌తో దేశవ్యాప్తంగా 65 మంది మరణించినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది.జూన్ 8న ఉదయం 8 గంటల వరకు దేశవ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య 6,133లకు చేరింది. గత 24 గంటల్లో 378 కొత్త కేసులు నమోదుకాగా.. ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. కేరళలో అత్యధికంగా 1950 యాక్టివ్ కేసులు ఉండగా.. గుజరాత్, పశ్చిమబెంగాల్, దిల్లీ తర్వాతి స్థానాల్లో ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ.. అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రాల వారీగా కొవిడ్ కేసులు ఇలా..డేటా బోర్డు వెల్లడించిన సమాచారం ప్రకారం.. కేరళలో అత్యధికంగా 1950 కేసులు నమోదయ్యాయి. గుజరాత్ 822, పశ్చిమబెంగాల్ 693, దిల్లీ 686, మహారాష్ట్ర 595, కర్ణాటక 366, ఉత్తరప్రదేశ్ 219, తమిళనాడు 194, రాజస్థాన్ 132, హరియాణా 102, ఆంధ్రప్రదేశ్ 86, బిహార్ 49, ఛత్తీస్‌గఢ్ 41, మధ్యప్రదేశ్ 39, పంజాబ్ 35, ఒడిశా 33, సిక్కిం 23, పుదుచ్చేరి 15, తెలంగాణ 10, జమ్మూ కశ్మీర్, గోవా, ఉత్తరాఖండ్‌లలో ఒక్కో రాష్ట్రంలో 9 చొప్పున కేసులు, అస్సాం 6, ఝార్ఖండ్ 4, హిమాచల్ ప్రదేశ్ 3, చండీగఢ్ 2, త్రిపురలో ఒకరు వైరస్ బారినపడినట్లు సమాచారం.. అరుణాచల్ ప్రదేశ్, మిజోరాంలలో ఎటువంటి కేసులు నమోదు కాలేదు

# తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో ఎన్‌డిఏ ప్రభుత్వాలు వస్తాయి: అమిత్ షా

పశ్చిమ బెంగాల్‌లో కూడా ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. ఏప్రిల్‌లో తాను తమిళనాడు సందర్శిస్తానని, ఏఐఏడిఎంకెతో సంబంధాలు పునరుద్ధరిస్తానని అన్నారు. ఇదిలావుండగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు నాయినార్ నాగేంద్రన్ డిఎంకె ప్రభుత్వాన్ని తన ప్రసంగంలో విమర్శించారు. పశ్చిమ కొంగు ప్రాంతంలో పోలీసులు వయో వృద్ధులపై లక్షిత దాడులు చేయడాన్ని ఆయన ప్రశ్నించారు. తమిళనాడులో శాంతిభద్రతల పరిస్థితి క్షీణించిందన్నారు. తాను వీలయినంత గరిష్ఠంగా అసెంబ్లీకి ఎంఎల్‌ఏలను తీసుకెళతానని ఆయన ప్రతిజ్ఞ చేశారు. ఇదిలావుండగా పార్టీ కార్యకర్తలు సంకల్పంతో పనిచేయాలని, డిఎంకెను అధికారం నుంచి దించేసే లక్షంతో పనిచేయాలని బిజెపి నాయకుడు కె. అన్నామలై అన్నారు.

# అచ్చం కాలిఫ్లవర్‌లా ఉండే ఇది మనకు చేసే మేలు ఏమిటో తెలుసా..?

చూసేందుకు అచ్చం కాలిఫ్లవర్ లా ఉంటుంది. ఆకుపచ్చని రంగులో ఉంటుంది. ఇప్పటికే మీకు అర్థమైపోయి ఉంటుంది, మేం దేని గురించి చెబుతున్నామో. అదేనండీ.. బ్రోకలీ. ఇది అచ్చం కాలిఫ్లవర్‌లాగే ఉంటుంది. కానీ పువ్వు మొత్తం ఆకుపచ్చని రంగులో ఉంటుంది. మనకు బ్రోకలీ అనేక చోట్ల లభిస్తుంది. దీని గురించి చాలా మందికి తెలియదు. కానీ ఇది అందించే ఆరోగ్య ప్రయోజనాలు అద్భుతమనే చెప్పాలి. బ్రోకలీని ఆహారంలో భాగం చేసుకుంటే ఎంతో మేలు జరుగుతుంది. అనేక పోషకాలు దీని ద్వారా మనకు లభిస్తాయి. బ్రోకలీ వల్ల పలు వ్యాధులను కూడా నయం చేసుకోవచ్చు. దీన్ని తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలని వైద్యులు, పోషకాహార నిపుణులు చెబుతున్నారు. బ్రోకలీలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు చర్మాన్ని సంరక్షిస్తుంది. కేవలం ఒక కప్పు బ్రోకలీని ఉడకబెట్టి తింటే మనకు రోజుకు కావల్సిన విటమిన్ సిలో 100 శాతం లభిస్తుంది.

**బరువు తగ్గేందుకు..** బ్రోకలీలో ఉండే విటమిన్ కె గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డ కట్టేలా చేస్తుంది. దీంతో తీవ్ర రక్త స్రావం అవకుండా జాగ్రత్త పడవచ్చు. బ్రోకలీలో ఫోలేట్ విటమిన్ బి9 అధికంగా ఉంటుంది. ఇది గర్భిణీలకు ఎంతో మేలు చేస్తుంది. శిశువు ఎదుగుదల సరిగ్గా ఉండేలా చేస్తుంది. పుట్టుక లోపాలు రాకుండా చూస్తుంది. కణజాల మరమ్మత్తులకు సహాయ పడుతుంది. బ్రోకలీలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. షుగర్ లెవల్స్ తగ్గేలా చేస్తుంది. కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. ఇందులో ఉండే పొటాషియం బీపీని నియంత్రిస్తుంది. కండరాల పనితీరును మెరుగు పరుస్తుంది.

**రక్తహీనతకు..** బ్రోకలీలో ఐరన్ కూడా అధికంగానే ఉంటుంది. ఇది రక్తంలో ఆక్సిజన్ రవాణాకు సహాయం చేస్తుంది. రక్తహీనత రాకుండా చూస్తుంది. బ్రోకలీని తినడం వల్ల క్యాల్షియం సమృద్ధిగా లభిస్తుంది. ఇది ఎముకలు, దంతాలను ఆరోగ్యంగా, దృఢంగా ఉంచుతుంది. కండరాల పనితీరు మెరుగు పడేలా చేస్తుంది. బ్రోకలీలో ఉండే మెగ్నిషియం నాడీ మండల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. గ్లూకోజ్ నియంత్రణకు సహాయం చేస్తుంది. బీపీని కంట్రోల్‌లో ఉంచుతుంది. ఇవే కాకుండా బ్రోకలీలో విటమిన్లు ఎ, ఇ, బి6లతోపాటు ఫాస్ఫరస్, జింక్ కూడా అధికంగానే ఉంటాయి. బ్రోకలీలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకాలుగా పనిచేస్తాయి. దీని వల్ల శరీరంలో అంతర్గతంగా వచ్చే వాపులు తగ్గిస్తాయి. దీంతో గుండె జబ్బులు, డయాబెటిస్ రాకుండా అడ్డుకోవచ్చు.

**కంటి ఆరోగ్యానికి..** బ్రోకలీలో ఉండే కెరోటినాయిడ్స్ కళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. కంటి చూపు మెరుగు పడేలా చేస్తాయి. శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. క్యాన్సర్ రాకుండా రక్షిస్తాయి. బ్రోకలీలో ఉండే విటమిన్ సి వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా బ్రోకలీతో మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. అయితే దీన్ని ఉడకబెట్టి లేదా పెనంపై కాస్త నెయ్యి వేసి వేయించి తినవచ్చు. ఎంతో రుచిగా ఉంటుంది. పచ్చిగా ఉన్నా కూడా రుచి మాత్రం అద్భుతంగా ఉంటుంది. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ దీన్ని ఎంతో ఇష్టంగా తింటారు. బ్రోకలీని తింటే అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చు.

## భారత కమ్యూనిస్టు పార్టీ 16వ మండల మహా సభలను విజయవంతం చేయండి

## సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి పిలుపు



**చేవెళ్ల. ఈరోజు తెలంగాణ. జూన్ 8** ఈరోజు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విలేఖరుల సమావేశం మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి హాజరై మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ చేవెళ్ల మండల 16వ మహా సభలు చేవెళ్ల పట్టణ కేంద్రంలోని సిపిఐ కాలనీ ఫేస్ 2లో జరుగుతాయని ఈ మహా సభలకు ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరు అవుతున్నారు అని ఈ మహా సభలలో నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని అదేవిధంగా భవిష్యత్తు పోరాటాల కార్యాచరణ నిర్ణయాలు తీసుకోవటం జరుగుతుందని కావున పార్టీ నాయకులు గ్రామ కార్యదర్శులు ప్రజాసంఘాల నాయకులు కార్మికులు కర్షకులు పార్టీ శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మండల మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏం ప్రబలింగం కౌన్సిల్ సభ్యులు సుభాన్ రెడ్డి సుధాకర్ గౌడ్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ ఇన్సబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్ పాల్గొన్నారు

## స్కూల్ నీ ప్రారంభించిన ఎమ్మెల్యే గారు




**తాడూరు మండలం. ఐతోల్. ఈరోజు తెలంగాణ. జూన్ 8** ఈరోజు తాడూరు మండలం ఐతోల్ గ్రామంలో న్యూ విషన్ స్కూల్ ని ప్రారంభించిన మన ప్రియతమ నేత ఎమ్మెల్యే %ణతీ%. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి గారు.. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు గారు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్ గారు,మాజీ కౌన్సిలర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## జయపురం గ్రామంలో వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరం ముగింపు




**ఈరోజు తెలంగాణ జూన్ 8 నర్సింహులపేట మండల ప్రతినిధి కొమిరే యాకయ్య నరసింహుల పేట**మండలంలోని జయపురం గ్రామంలో విశ్రాంత వ్యాయమ ఉపాధ్యాయుడు వీరారెడ్డి సారథ్యంలో వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న దాత వెంగాల ప్రవీణ్ రెడ్డి గారు ఇమ్మడి కృష్ణమూర్తి. రవికుమార్ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బండి రమేష్ నెలకుర్తి అశోక్ పాల్గొన్నారు. క్రీడా కారిలని ఉద్దేశించి పెద్దలు మాట్లాడుతూ ఇప్పుడున్న విద్యార్థులు చరవానికి దూరం ఉండి ఆటలకు దగ్గరగా ఉండాలని అది వ్యక్తిత్వ వికాసాన్ని మెరుగు పరుస్తుందని నాయకత్వ లక్షణాలను అందిస్తుందని ఎంత డబ్బు సంపాదించిన ఆరోగ్యం ముఖ్యం ఆటలతో ఎనలేని మేలు జరుగుతుందని ఆటలపై ఉన్న మక్కువతో ఉన్నత శిఖరాలకు చేరాలని క్రీడాకారిలను ఉద్దేశించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో నేలకుర్తి ఉప్పల్ రెడ్డి శీను అంతర్జాతీయ క్రీడాకారిని చందు లావణ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## సూట్‌కేస్‌లో తొమ్మిదేళ్ల బాలిక మృతదేహం



ఈశాన్య ఢిల్లీలోని దయాల్పూర్ ప్రాంతంలోని ఓ సూట్ కేసులో తొమ్మిదేళ్ల బాలిక మృత దేహం లభ్యమైంది. ఆమెపై అత్యాచారం చేసి, చంపేసి ఉంటారన్న ఆరోపణలను ఆమె కుటుంబ సభ్యులు చేశారు. దీనిపై స్థానికులు నిరసన వ్యక్తం చేశారు. స్థానికులు కూడా ఆ మైనర్ బాలికపై అత్యాచారం, హత్యకు పాల్పడి ఉంటారన్న ఆరోపణలు చేశారు. శనివారం సాయంత్రం ఆ బాలిక మృతదేహం లభ్యమైంది. అక్కడ శాంతిభద్రతలను కాపాడడానికి పోలీసులు, పారామిలిటరీ సిబ్బందిని మోహరించారు. ఈ దారుణ నేరానికి పాల్పడిన వ్యక్తి మృతదేహాన్ని సూట్‌కేస్‌లో కుక్కి పారిపోయినట్లు పోలీసులు భావిస్తున్నారు. లైంగిక దాడి సహా అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు సీనియర్ పోలీసు అధికారులు తెలిపారు.'మరణానికి కారణాన్ని నిర్ధారించడానికి మేము శవ పరీక్ష నివేదిక కోసం ఎదురు చూస్తున్నాము. పరారీలో ఉన్న నిందితులను పట్టుకోవడానికి బృందాలను ఏర్పాటు చేసాయి. ఈ విషయాన్ని మేము అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్నాము' అని ఓ పోలీసు అధికారి అన్నారు. నెహ్రూ విహార్ నివాసి అయిన ఆ బాలిక శనివారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో సమీపంలో నివసిస్తున్న బంధువుకు ఐస్ ఇవ్వడానికి వెళ్లిందని ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు.

# కష్టజీవుల రాజ్యం ఎర్రజెండాతోనే సాధ్యం..

**సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య.**

**సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి**

**ఘనంగా సిపిఐ పార్టీ బాలాపూర్ మండలం 6వ మహాసభ**

**సిపిఐ పార్టీ బాలాపూర్ మండల కార్యదర్శిగా ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి ఎన్నిక**

**సిపిఐ పార్టీ బాలాపూర్ మండల సహాయ కార్యదర్శిగా జాటోత్ రెడ్యా నాయక్ ఎన్నిక**





**బాలాపూర్. ఈరోజు తెలంగాణ. జూన్ 8** లిభారత కమ్యూనిస్టు పార్టీ బాలాపూర్ మండల 6వ మహాసభ హెూలీయ దాసరి సంక్షేమ సంఘం భవన్ లెనిన్ నగర్ లో ఘనంగా నిర్వహించారు... సిపిఐ పార్టీ మండల మహా సభ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ జెండాను సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ఎగరవేశారు... మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ బాలాపూర్ మండలంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహించామని ప్రజల సమస్యల పరిష్కారం ఎజెండాగా సిపిఐ పార్టీ పనిచేస్తుందని కష్టజీవుల రాజ్యం కమ్యూనిస్టు పార్టీతోనే సాధ్యమని అన్నారు.... పెట్టుబడిదారీ సమాజంలో తీవ్ర అసమానతలు పెరిగిపోతున్నాయని అసమానతలు లేని సమాజం కష్టజీవుల శ్రామికుల సమాజం ఎర్రజెండాతోనే సాధ్యమని దోపిడీ లేని సమసమాజ స్థాపన కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహించాలని పేర్కొన్నారు... కేంద్ర ప్రభుత్వం అమాయక ఆదివాసి గిరిజనులపై అత్యాకాండ కొనసాగిస్తుందని మావోయిస్టులు చర్చలకు ఆహ్వానించిన నేపథ్యంలో వెంటనే మావోయిస్టులతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.... పాలకవర్గాలు ప్రజల సమస్యలు పరిష్కారం దిశగా పనిచేయడం లేదని బడా కార్పొరేట్ పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్నారని విమర్శించారు.... ప్రజా సమస్యలపై సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతంగా నిర్వహించాలని మహాసభలో పిలుపునిచ్చారు...

అనంతరం సిపిఐ పార్టీ బాలాపూర్ మండల కౌన్సిల్ ను 15 మంది సభ్యులతో మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు...లిసిపిఐ పార్టీ బాలాపూర్ మండల కార్యదర్శిగా ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి సహాయ కార్యదర్శిగా జాటోత్ రెడ్యానాయక్ కౌన్సిల్ సభ్యులుగా పిచ్చిరాజు, దేరంగుల శంకరయ్య, జాజాల అంజయ్య, శివ , బండ యాదమ్మ యాదవ్, రమా పాండు నాయక్, వీరస్వామి, కౌసల్య, దేవయ్య, రమేష్, మిరియాల లక్ష్మమ్మ, పద్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు..

# కలగంటి కలగంటి ఈశ్వరా....

**కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు...**

**కనుమరుగవుతున్న వయ్యా...**

**సీఎం కండ్లు కప్పి మాయం... సాక్ష్యాలతో బట్టబయలు...**

**దరఖాస్తు చేసుకున్న పేదోళ్ల ఇల్లు అంతర్గతంగా మాయం... ఓ మహిళ..**

**ఎమ్మెల్యే గారు ఏం చేస్తున్నారు...**






**హైదరాబాదు జూన్ 9 ఈరోజు తెలంగాణ న్యూస్ ప్రతినిధి: ఆర్కే :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నిరుపేద ప్రజల కోసం ప్రజా పాలన దరఖాస్తుల ద్వారా ఇండ్లు లేని నిరుపేదలు దరఖాస్తులు చేసుకోవాలని తెలంగాణ 33 జిల్లాలలో క్యాంపులు ఏర్పాటు చేశారు, 17 నెలలు కావస్తున్నా అవి అర్హులైన నిరుపేదలకు దక్కనీయకుండా కొంతమంది మధ్య దళారీలు అదే పార్టీకి చెందిన ఓ మహిళ అతి చాకచక్యంగా వ్యవహరించి కొల్లూరు గ్రామపంచాయతీ పటాన్ చెరువు నియోజకవర్గం, సంగారెడ్డి జిల్లాలో ఈ సమస్య నెలకొంది, గత కొన్ని నెలల నుండి అర్హులైన నిరుపేదలు మాకు ఇండ్లు ఎందుకు రావడం లేదని కండ్లు కాయలు కాసేలా ఎదురుచూపులు చూశారు, కానీ ఏ దరఖాస్తు పెట్టుకోకుండా అంతర్గంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, లకు తెలియకుండా గుట్టుచప్పుడు కాకుండా 10 లక్షల నుండి 25 లక్షల వరకు కొల్లూరు లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు విక్రయించినట్లు సమాచారం, అందింది ఈ మేరకు అఖండవ్యం భూమి న్యూస్ ప్రతినిధి గతంలో టిఆర్ఎస్ ఆ తర్వాత కాంగ్రెస్ ఇలా పార్టీలు మార్చి ప్రభుత్వ ఇండ్లను అర్హులైన లబ్ధిదారుల దగ్గర పర్సంటేజీల కు అలవాటు పడి కొనుగోలు చేసి విక్రయం చేసి ఈమె వ్యవహారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నట్లు తెలిసింది, ఈ వ్యవహారం చిన్నగా ప్రింట్ మీడియా దృష్టికి రాగా ఆమె వాయిస్ మాట్లాడిన మాటలు రికార్డింగ్ లో బయటపడ్డాయి, ఈ వ్యవహారాన్ని చూస్తుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నిర్లక్ష్యమే అంతర్గతంగా వ్యవహారాన్ని నడిపిస్తున్నట్లు ప్రజల నుండి ఆరోపణలు వస్తున్నాయి, 17 నెలలు అయినా గాని నేటి వరకు అర్హులైన నిరుపేదలకు ఇండ్లు ఎందుకు పంపిణీ చేయడం లేదని ప్రజలు తిట్టుకుంటున్నా రేవంత్ రెడ్డి ముఖం చాటేసుకుంటున్నారు, ఈయన ఇలాగే వైఖరి మారిస్తే కెసిఆర్ నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేవలం అమ్మకాళ్ళకే సరిపోతుందని స్పష్టంగా చెప్పవచ్చు, ఇండ్లు అమ్ముకుంటున్న ఒక మహిళను గుర్తుపట్టలేని కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలు లోకల్ లీడర్లు. ఎందుకు ఉన్నారు అర్థం కావడం లేకపోయింది. ఈ వ్యవహారాన్ని మీడియా బట్టబయలు చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆ మహిళకు ఎలాంటి శిక్ష వేస్తుందో. వేచి చూడాల్సిందే.

# పదవులకోసం కాదు ప్రజల కోసం పనిచేసే పార్టీ సిపిఐ...

**ప్రభుత్వ పథకాలను నిరుపేదలకు అందించే లక్ష్యంగా పనిచేయాలి...**

**పెంట్లవెల్లి సిపిఐ మండల మహాసభల్లో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం బాల నరసింహ**



**కొల్లాపూర్. పెంట్లవెల్లి. ఈరోజు తెలంగాణ. జూన్ 8**పెంట్లవెల్లి, జూన్ 08: ప్రభుత్వ పదవుల కోసం భారత కమ్యూనిస్టు పార్టీ పనిచేయదని, ప్రజల పక్షాన పోరాటాలు చేసి ప్రజా సంక్షేమం కోసం పాటు పడుతుందని, ఏ ఎన్నికలు వచ్చినా ప్రజా తీర్పును గౌరవిస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాల నరసింహా అన్నారు. ఆదివారం పెంట్లవెల్లి మండల కేంద్రంలో న్యాయవాది చిన్న కురుమయ్య అధ్యక్షతన సిపిఐ మొదటి మహాసభలు నిర్వహించగా బాల నరసింహా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీ, వంద సంవత్సరాల చరిత గల పార్టీ సిపిఐ పార్టీ అని ఆయన అన్నారు. 1975, 76 సంవత్సర కాలంలో ఇందిరా గాంధీ ప్రధాని కావడానికి ప్రధానంగా సిపిఐ పార్టీ ఎంపీల మద్దతు ఇవ్వడం జరిగిందనీ, ఈ మద్దతు ద్వారా కార్మిక చట్టాలను, నిరుపేద సంక్షేమాల పథకాలకు చట్టాలు చేయడం జరిగిందనీ ఈ ఘనత నేటివరకు ఒక సిపిఐ పార్టీకే దక్కిందని వారన్నారు. నియోజకవర్గంలో లభించేటటువంటి ముడి సరుకుల ఆధారంగా పరిశ్రమలను ఏర్పాటు చేసి కొల్లాపూర్ ప్రాంత అభివృద్ధికి పాటుపడాలని పేద ప్రజల కోసం సిపిఐ పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిందన్నారు . అభివృద్ధి లక్ష్యంగా కమ్యూనిస్టుల పోరాటాలు ఉంటాయని వంద సంవత్సరాల కమ్యూనిస్టు పార్టీ చరిత్రలో పదవులు ఉన్నా లేకున్నా కార్మిక ,కర్షక ,పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేసిన వారు కమ్యూనిస్టులు మాత్రమేనని ఆయన అన్నారు. ఒకప్పుడు కరువు ప్రాంతంగా ఉన్నటువంటి కొల్లాపూర్ ప్రాంతం కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా సాధించినటువంటి కేఎల్ఐ ద్వారా అభివృద్ధి దిశగా సాగుతుందని అదేవిధంగా పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ఇంకా అభివృద్ధి చెందుతుందని పెంట్లవెల్లి గ్రామంలో చౌడేశ్వరి దేవాలయం దగ్గర ఉన్న ప్రభుత్వ భూమిలో ఇల్లు లేనటువంటి పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సవటా చెరువును ట్యాంక్ బండు చేసే పనులను తక్షణమే పూర్తి చేయాలినీ ఆయన అన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలను అమలుపరచాలని ఇందిరమ్మ ఇళ్ళను నిరుపేదలైన ఇండ్లు లేని ప్రతి ఒక్కరికి ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్ల సెలెక్షన్ లిస్టును గ్రామపంచాయతీ కార్యాలయంలో అతికించాలని, రైతు భరోసా నిధులు పూర్తిస్థాయిలో రైతులకు తక్షణమే అందజేయాలని, కేంద్ర ప్రభుత్వం కుల, మత ,ప్రాంత ప్రతిపాదికన పరిపాలన కొనసాగించడం సిగ్గుచేటని, పహల్గాం తీవ్రవాదుల దాడి తర్వాత దేశ రక్షణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని వారు అన్నారు కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే దేశంలో రాష్ట్రంలో అనేక హక్కులు సాధించబడ్డాయని, 100 సంవత్సరాలుగా ఏనాడు అధికారంలో లేకున్నా నిరంతరం దేశ అభివృద్ధి కొరకై ప్రజల పక్షాన పోరాడిన చరిత్ర కమ్యూనిస్టులదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఏఎల్ రాష్ట్ర కార్యదర్శి బత్తిని రాము, జిల్లా కార్యదర్శి చిన్న కురుమయ్య, కొల్లాపూర్ మండల కార్యదర్శి తుమ్మల శివుడు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కిరణ్ కుమార్, ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు వంక గోపాల్, మండల కన్వీనర్ దేవ సహాయం , నిరంజన్ నాయుడు , సురేష్ , ఏఐటీయూసీ నాయకులు సువర్ణ , రాజు నరసింహ ,శేఖర్ ,మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ఈరోజు తెలంగాణ
ప్రజల ఆయుధం..

సోమవారం 09 జూన్ 2025

## ఎడిటోరియల్

# నిజాలు దాచిపెట్టి.. జిడిపి కనికట్టు

దేశంలో జిఎస్‌టి (గూడ్స్ అండ్ సర్వీస్ పన్ను) వసూళ్లు బాగా పెరిగాయి. మే నెలలో జిఎస్‌టి వసూళ్లు రూ. 2 లక్షల కోట్లను దాటింది. ఏప్రిల్‌లో జరిగిన లావాదేవీల వల్ల మే నెలలో దాని ఫలితాలు కనిపించాయి. ఆర్థిక అస్థిరత నెలకొన్న పరిస్థితుల్లో, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలతో ప్రపంచ దేశాలు అల్లకల్లోలమై ప్రపంచ వాణిజ్యం గందరగోళంలో పడిన తరుణంలో ఈ విధంగా జిఎస్‌టి వసూళ్లు అమాంతంగా పెరగడం ఆశ్చర్యమే. వాణిజ్యం పుంజుకుని దిగుమతుల నుంచి 25 శాతం ఆదాయం పెరిగింది.జిఎస్‌టి రెండింతలు పెరగడం బలమైన ఆర్థిక కార్యకలాపాలకు, పన్నుల వసూలు వ్యవస్థలో పరిపక్వతకు సంకేతాలుగా ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. 2025లో భారత్ 7.4 శాతం జిఎస్‌టితో ప్రపంచ నాలుగో ఆర్థిక వ్యవస్థగా రూపొందడానికి జపాన్‌ను అధిగమిస్తుందని ఇటీవల అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) బాహాటంగా ప్రకటించింది. ఇవి గుర్తింపదగిన మైలురాళ్లుగా చెప్పుకున్నప్పటికీ సంపూర్ణ స్థూలదేశీయోత్పత్తి (జిడిపి) ఆధారంగా మాత్రమే పోలికలు ఉంటాయి. కానీ ప్రస్తుత జీవన వాస్తవాలపై జిడిపి పరిమిత అంతర్ దృష్టిని అందిస్తుంది. ఆర్థిక వ్యవస్థ పరిమాణాన్ని పూర్తిగా అర్థం చేసుకోవడానికి సంపూర్ణ జిడిపి గణాంకాలు మాత్రమే ఉపయోగపడతాయి. కానీ సంపద పంపిణీ ఎలా చేయబడుతుందో, దేశం ఎలా అభివృద్ధి చెందిందో, ప్రజలు ఎలా విలవిల్లాడుతున్నారో, తదితర వాస్తవాలను పట్టుకోలేకపోతున్నాయి. జనాభా పరిమాణం, జీవన వ్యయం, ఆదాయ అసమానతలను కప్పిపుచ్చుతున్నాయి.ఒక దేశం మొత్తం మీద పెద్ద ఆర్థిక వ్యవస్థను కలిగి ఉండవచ్చు. కానీ అది తప్పనిసరిగా సంపదకు అనుగుణంగా ఉండదు. అలాగే అభివృద్ధి చెందిన జీవన ప్రమాణాలను ప్రతిబింబించదు. ఉదాహరణకు భారత్ సంపూర్ణ జిడిపి (బిలియన్ డాలర్లలో) 2000 సంవత్సరంలో 468.4 బిలియన్ డాలర్ల నుంచి 2025 లో 4,187 బిలియన్ డాలర్లకు పెరిగినట్టు అంచనా వేయబడింది. ఈ ప్రక్రియలో జపాన్ గణాంకాలను తృటిలో అధిగమించడమవుతోంది. కానీ వాస్తవాలను విశ్లేషిస్తే భారతదేశ తలసరి స్థూల దేశీయోత్పత్తి (జిడిపి పెర్ కేపిటా) అంటే ఒక సంవత్సరంలో ఒక వ్యక్తికి లభించే సగటు ఆదాయం% 2025లో జపాన్ తలసరి ఆదాయం కన్నా 12 రెట్లు తక్కువగానే ఉంది. ఈ విషయాన్ని స్పష్టంగా చెప్పడానికి పోలెండ్‌ను మనం పోల్చిచూద్దాం.దిగువ మధ్యాదాయం నుంచి అధిక ఆదాయ ఆర్థికానికి తరచుగా త్వరితంగా పరివర్తన చెందే దేశంగా ప్రస్తావించబడుతోంది. పోలెండ్ మొత్తం జిడిపి చూస్తే భారత జిడిపి కన్నా నాలుగు రెట్లు చిన్నది. కానీ పరిశీలిస్తే ఆ దేశం తలసరి జిడిపి తొమ్మిది రెట్లు ఎక్కువ. ఆర్థిక వృద్ధి అన్నది దేశ పురోగతికి ముఖ్యమైన సూచిక. అదే విధంగా సామాజిక, విద్య, ఆరోగ్య రంగాలతోపాటు ప్రజాస్వామ్య సూచికలు సాధించిన పురోగతిని అంచనా వేయడం కూడా అంతే ముఖ్యం.ఇవన్నీ వాస్తవ పురోగతిని లెక్కకట్టడానికి అర్థవంతమైన ప్రమాణాలు. రెండు దశాబ్దాల నాటి డేటా ఆధారంగా భారత్, పోలెండ్, జపాన్ దేశాల పురోగతిని పరిశీలిస్తే మొట్టమొదట ఉద్యోగాల స్వభావాన్ని లెక్కలోకి తీసుకోవాలి. 2023 వరకు భారత దేశ శ్రామికశక్తి 45% ఇంకా వ్యవసాయంపైనే ఆధారపడి ఉంటోంది. దీనికి విరుద్ధంగా పోలెండ్, జపాన్ దేశాల్లో ఈ పరిస్థితి 10 శాతం కన్నా తక్కువగా ఉంది.ఆయా దేశాల్లో పారిశ్రామిక, సేవా రంగాల్లో ఉద్యోగాలు 10 శాతం మించి పెరిగాయి. ఇక సాధారణ ఉపాధిలో వేతనాలు, జీతాలు పొందే కార్మికుల వాటాను పరిశీలిస్తే ఎవరైతే అధికారిక ఒప్పందాల్లో ఉన్నారో వారు భారత్‌లో 2023లో కేవలం 23.9% మాత్రమే ఉండగా, జపాన్‌లో 91%, పోలెండ్‌లో 80.1% ఉన్నారు. కాలేజీ స్థాయి చదువుల్లో 2022లో భారత్‌లో 32.7% మాత్రమే నమోదు ఉండగా, జపాన్‌లో 65%, పోలెండ్‌లో 75% ఉంది. ఆరోగ్యం విషయంలో భారత్‌లో వ్యక్తి సరాసరి గరిష్ఠ ఆయుర్దాయం 72 ఏళ్లు కాగా, జపాన్‌లో 84 ఏళ్లు, పోలెండ్‌లో 78.5 ఏళ్లుగా ఉంది. ఆరోగ్య సంరక్షణ ఎంతవరకు ప్రాప్తిస్తుందో అన్నది ఆ దేశంలోని శిశు మరణాల రేటును ప్రతిబింబిస్తుంది.

ఏడాది లోపు వయసున్న శిశువుల్లో వెయ్యి జననాల్లో ఎన్ని మరణాలు ఉన్నాయో దానిని బట్టి ఆరోగ్య సంరక్షణను పరిగణించవచ్చు ఆయా దేశాల్లో శిశు మరణాల రేటు 2000 నుంచి 2023 మధ్య కాలంలో సగానికి సగం తగ్గగా, భారత్‌లో ఈ రేటు 24.5 శాతం వరకు ఉంది. జపాన్, పోలెండ్ దేశాల్లో వెయ్యి జననాల్లో ఐదు కన్నా తక్కువ మరణాల రేటు ఉంది. ఇవన్నీ కలిపి మానవ అభివృద్ధి సూచికను ఆయా దేశాల్లో సూచిస్తాయి. ఆరోగ్యం, విద్య రంగాలు, జీవన వ్యయం ఈ విధంగా మొత్తం సాధించిన లక్షాలను మానవ అభివృద్ధి సూచిక కింద పరిగణిస్తారు. ఇది 0 నుంచి 1 మధ్యలో లెక్కిస్తారు. 1 అన్నది ఎక్కువ మానవాభివృద్ధి కింద వస్తుంది.భారత్ హెచ్‌డిఐ (మానవాభివృద్ధి సూచిక) 2023 లో 0.635 గా చాలా కనీసంగా పరిగణింపబడగా, జపాన్, పోలెండ్‌ల్లో 0.9 మార్కును దాటింది. ఇది ఎక్కువ మానవాభివృద్ధికి సంకేతం. భారత తలసరి ఆదాయం ప్రస్తుత ధరల వద్ద రూ. 1,72,000 కు చేరినట్టు జాతీయ గణాంక కార్యాలయం వెల్లడించింది.

# సి ఆర్ పాలిక్ క్లినిక్ లో. నూతనంగా సిటీ స్కానింగ్.






కొండాపూర్.ఈరోజు తెలంగాణ. జూన్ 8 సి ఆర్ ఫౌండేషన్ లో ఈరోజు రోటరీ వారి సౌజన్యంతో సిఆర్ పాలిక్ క్లినిక్ సిటీ స్కాన్ శ్రీ సత్య బొల్లి ప్రొఫిలిక్స్ తో ప్రారంభించబడినది. అలానే డాక్టర్ కే నారాయణ గౌరవాధ్యక్షులు గారితో సిటీ రిపోర్టింగ్ రూమ్ ప్రారంభించబడినది. ఈ సిటీ స్కాన్ 32-96 స్లైడ్స్ తో 5 ఎం ఎం లోపలి వరకు సిటి లు తీయవచ్చు. కొండాపూర్ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకి తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉండేలా ప్రజలు అందరూ ఉపయోగించుకోవచ్చు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ డెక్కన్ ప్రెసిడెంట్ జస్విందర్ బార్గి , ప్రోగ్రాం కోఆర్డినేటర్ మిస్టర్ నితీష్ స్వాగతం పలికి ప్రెసిడెంట్ జస్విందర్ బైర్గి, సిఆర్ఎఫ్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ కే నారాయణ ,డిస్టిక్ గవర్నర్ శరత్ చౌదరి, శ్రీ సత్య బొల్లి ,డాక్టర్ జయం చుక్క, ప్రొఫెసర్ డి ప్రసాద్ రావు పద్మశ్రీ అవార్డు గ్రహీతని వేదికపైకి ఆహ్వానించారు. ప్రెసిడెంట్ బైర్గి అధ్యక్షత వహించి సిఆర్ఎఫ్ రోటరీ కోపరేషన్ గురించి మాట్లాడారు. డాక్టర్ కే నారాయణ రోటరీ వారు చొరవ తీసుకొని తీసుకుని సిటీ స్కాన్ ప్రారంభించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ముందు ముందు ప్రజలకి సేవలు అందించడంలో సి ఆర్ ఫౌండేషన్ ఎప్పుడూ ముందు ఉంటుందని అన్నారు .డిస్టిక్ గవర్నర్ శరత్ చౌదరి, ప్రొఫెసర్ ప్రసాద్ రావు గారు మాట్లాడారు. డాక్టర్ రజిని వందన సమర్పణ చేయగా ప్రొఫెసర్ బి రంగారెడ్డి, సిఆర్ఎఫ్ కోశాధికారివి చెన్నకేశవరావు , డాక్టర్ అరుణ, డాక్టర్ కేజియా, డాక్టర్ భరత్, డాక్టర్ ఉమా, అలానే రోటరీ వారు శైలేష్, డాక్టర్ జయంత్ తదితరులు పాల్గొన్నారు, ఈ సమావేశానికి సహకరించిన సి ఆర్ పాలీ క్లినిక్ స్టాఫ్ కి, ఓల్డ్ ఏజ్ హోమ్ స్టాఫ్ కి ధన్యవాదాలు తెలిపారు.

# చుట్టుముడుతున్న యుద్ధాగ్ని జ్వాలలు




రష్యాతో భారత్ తన సంబంధాలు తెంచుకోవాలని చెప్పడం ద్వారా అమెరికా దాదాపుగా భారత్‌ను హెచ్చరించినట్లుగానే భావించాలి. అమెరికా వాణిజ్య కార్యదర్శి లుత్నిక్ మాటలు డొనాల్డ్ ట్రంప్ మాటలుగానే భావించాలి. రష్యా వద్ద ఆయుధాలు కొనుగోలు చేయడం వాషింగ్టన్‌ను వ్యతిరేకించడమేనన్న అమెరికా వ్యాఖ్యలు అనుచితం. అమెరికా తన ఆర్థిక దివాళాకోరుతనాన్ని ట్రేడ్ డీల్స్ ద్వారా తేటతెల్లం చేస్తున్నది. భారత్‌పై ప్రతీకార సుంకాలను విధిస్తూ ఇబ్బందిపెట్టాలని చూసిన ట్రంప్‌కు భారత్ కూడా ప్రతీకార సుంకాలతోనే గుణపాఠం నేర్పడానికి సంసిద్ధమైనది. చిరకాల మిత్రులైన భారత్-రష్యాలను విడదీయాలనే దుర్మార్గమైన ఆలోచనకు అమెరికా స్వస్తి చెప్పాలి. ఉగ్రమూకలకు స్వర్గధామమైన పాకిస్తాన్ పట్ల అమెరికా ఉదార స్వభావాన్ని ప్రదర్శించడం సిగ్గుచేటు. ఇటీవల పుతిన్- అజిత్ దోవల్ మధ్య జరిగిన సంభాషణలు అమెరికాకే కాకుండా చైనా, పాక్, బ్రిటన్‌లకు వెన్నులో వణుకు పుట్టించాయి.ఒక వైపు అమెరికా, బ్రిటన్ మరికొన్ని యూరప్ దేశాలు రష్యాకు వ్యతిరేకంగా ఉక్రెయిన్‌కు భారీగా ఆయుధాలను సరఫరా చేస్తున్నాయి. ఉగ్రవాదులను పెంచి పోషిస్తూ, భారత్‌లో మారణహోమం సృష్టిస్తున్న పాక్‌ను మందలించకుండా భారత్‌లో ఉగ్రవాద కార్యకలాపాల (%వతీతీశీతీఱర ఖఒఱజ్ఱవం%) కు వెన్నుదన్నుగా నిలుస్తున్న పాక్‌ను ఎదిరించేందుకు రష్యాతో ఆయుధ ఒప్పందం కుదుర్చుకుంటున్న భారత్‌పై ఈర్ష్యాద్వేషాలను ప్రదర్శిస్తున్న అమెరికా వైఖరి అసమంజసం. పాక్ ఆక్రమిత కశ్మీర్ ఎంతో అందమైన ప్రాంతం. ఉగ్రవాదులతో, జిహాదీ శిక్షణలో ఎలాంటి అభివృద్ధి సాధించకుండా పిఓకె నిస్తేజంగా మారిపోయింది. పిఓకె ప్రజలకు తినడానికి తిండిలేదు. విద్య, ఉపాధి అవకాశాలు లేవు. భారత్‌లోని జమ్మూ కశ్మీర్ ఇందుకు విరుద్ధం.కశ్మీర్ ప్రజలు టూరిజంతో ఉపాధి అవకాశాలు పొందుతున్నారు. ఉగ్రవాదం వలన జీవితాలు ఎంత దుర్భరంగా మారతాయో అక్కడ ప్రజలకు అర్థమైనది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత కొంత కాలం అలజడులు చెలరేగినా అక్కడ జరుగుతున్న ఆర్థిక కార్యకలాపాలు కశ్మీర్ ప్రజల్లో మార్పును తెచ్చిన మాట కాదనలేని సత్యం. ఎవరో కొద్ది మంది చేసే పనుల వలన కశ్మీర్‌లో ఏదో జరిగిపోతుందనుకోవడం విడ్డూరం. జమ్మూకశ్మీర్‌లో జరుగుతున్న అభివృద్ధిని గమనించిన తరువాత పాక్ ఆక్రమిత కశ్మీర్ ప్రజలు కూడా భారత్‌లో విలీనం కావాలని కోరుకుంటున్నారు. జై శంకర్, యోగి ఆదిత్యనాథ్, రాజ్ నాథ్ సింగ్ వంటి వారు పిఓకె స్వాధీనం గురించి ఇదివరకే తమ అభిప్రాయాలను కుండబద్దలు గొట్టినట్టు చెప్పారు. పిఓకెను భారత్ స్వాధీనం చేసుకుంటుందా? ఇందుకు చైనా, అమెరికాలు అభ్యంతరం చెప్పి, పాక్‌కు ఆయుధాలు సరఫరా చేసి భారత్‌పై యుద్ధానికి ప్రేరేపిస్తాయా? అనే విషయం తేలాలి.రష్యా- ఉక్రెయిన్ల మధ్య గత మూడున్నర సంవత్సరాలుగా కొనసాగుతున్న యుద్ధాన్ని ఆపడం అమెరికాకు చేతకాలేదు. పైగా ట్రంప్‌ను జెలెన్‌స్కీ ప్రత్యక్షంగానే విమర్శించిన విషయం మరవలేం. తన మద్దతు లేకపోతే ఉక్రెయిన్ యుద్ధం చేయలేదని డాంబికాలు పలికిన అమెరికాను సవాల్ చేస్తూ, మునుపెన్నడూ లేని విధంగా రష్యాపై ఉక్రెయిన్ స్పైడర్ వెబ్ ఆపరేషన్‌ను చేపట్టి రష్యాను భయపడేలా చేసింది.రష్యాలోని కీలకమైన క్రిమియా బ్రిడ్జిని ఉక్రెయిన్ కూల్చింది. 41 యుద్ధ విమానాలు, ఒక బ్రిడ్జిని ధ్వంసం చేసి పటిష్టమైన రక్షణ వ్యవస్థ కలిగిన రష్యాకు సవాల్ విసిరిన ఉక్రెయిన్‌కు నాటో దేశాలు సహకారం అందించడం వలన జరిగే మహావిలయాన్ని ఊహించగలమా?రష్యా కూడా ఉక్రెయిన్‌కు చెందిన వందలాది మంది సైనికులను హతమార్చినట్టు ప్రకటించుకుంది. ఉక్రెయిన్ దాడులకు ప్రతీకారం తీర్చుకుంటామని రష్యా చేసిన హెచ్చరిక ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందో చెప్పలేం.రష్యాకు యుద్ధంలో సహాయం చేయడానికి ఉత్తర కొరియా సంసిద్ధత వ్యక్తం చేసింది. వేలాది సైన్యం, ఆయుధాలతో కిమ్ రష్యాకు అండగా ఉండబోతున్నారు. ఉక్రెయిన్ రష్యాపై ఆకస్మికంగా దాడి చేసి ఎయిర్‌బేస్‌లను ధ్వంసం చేయడం అవాంఛనీయ పరిణామంగా భావించాలి. అహం దెబ్బతిన్న రష్యా ఉక్రెయిన్‌పై భారీ స్థాయిలో విరుచుకుపడడానికి సిదంగా ఉంది. రష్యా రిటాలియేషన్ ఏ స్థాయిలో ఉంటుందో ఊహించలేం. ఈ పరిణామాల వలన అమెరికా, నాటో దేశాలు ఉక్రెయిన్ పక్షాన నిలబడి భారీ యుద్ధానికి తెరతీసే అవకాశముంది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగింపు దశకు చేరుకుందని అందరూ భావిస్తున్న తరుణంలో అనుకోని విధమైన మలుపులు తిరుగుతూ ప్రపంచాన్ని భయానకమైన వాతావరణంలోకి నెట్టింది. ఉక్రెయిన్‌పై ప్రతీకారం తీర్చుకుంటామని రష్యా అధ్యక్షుడు పుతిన్ ట్రంప్‌కు స్పష్టం చేసారు. ఎక్స్ ద్వారా ట్రంప్ ఈ విషయాన్ని తేల్చిచెప్పారు. భారత్ -రష్యా సంబంధాలను అమెరికా జీర్ణించుకోలేకపోతున్నది. భారత దేశానికి అంతర్జాతీయంగా అన్నివిధాలుగా సహకరిస్తున్న ఏకైక విశ్వసనీయమైన దేశం రష్యా. అలాంటి రష్యాకు మన దేశం ఎంతో రుణపడి ఉంది. 1971లో జరిగిన ఇండో-పాక్ యుద్ధంలో అమెరికా, బ్రిటన్ వంటి దేశాలు పాకిస్తాన్‌కు మద్దతు తెలిపినా, అప్పటి సోవియట్ యూనియన్ భారత్‌కు అన్ని విధాలా సాయంచేసి నిజమైన స్నేహానికి నిర్వచనం చెప్పింది. అప్పటి సోవియట్ యూనియన్ నుంచి నేటి రష్యా వరకు భారత్‌కు వెన్నంటి ఉన్న మిత్ర దేశంతో భారత్‌ను వేరుచేయాలని అమెరికా విఫల ప్రయత్నాలు చేస్తున్నది. ఆసియా, ఐరోపా ఖండాల్లో విస్తరించి ఉన్న రష్యా ఒకప్పటి సోవియట్ యూనియన్‌లో ఒక భాగం. కొన్ని దేశాల కుట్రల వలన, మిఖాయిల్ గోర్బచేవ్ విధానాల వలన ఎంతో ఖ్యాతి గాంచిన సోవియట్ యూనియన్ విడిపోయింది.15 కామన్ వెల్త్ ఇండిపెండెంట్ స్టేట్స్‌లో రష్యా ఒక కీలకమైన దేశం. సోవియట్ యూనియన్ నుంచి విడిపోయిన రష్యా ఈనాటికీ మిగిలిన ప్రాంతాల కంటే అత్యధిక ఆయుధ, సైనిక బలగం గల దేశం. అప్పటి సోవియట్ యూనియన్ మాదిరిగా రష్యా కూడా ఒక అగ్రరాజ్యం. ప్రపంచంలోనే అత్యధిక విస్తీర్ణంగల దేశంగా మైదానాలతో, వ్యవసాయ భూములతో, సహజ వనరులతో తులతూగుతున్న రష్యా అంటే ఈనాటికీ కొన్ని దేశాలకు గిట్టదు. అమెరికా, బ్రిటన్ వంటి దేశాలు రష్యాకు బద్ధశత్రువులు. ఇటీవల కాలంలో రష్యాపట్ల స్నేహ వైఖరిని ప్రదర్శించినట్లు నటించిన ట్రంప్ తన దుర్బుద్ధిని చాటుకున్నారు. రష్యా కు భారత్ మరింత సన్నిహితంగా మెలగడం అమెరికాకు నచ్చడంలేదు. అమెరికాలో స్థిరపడ్డ భారతీయులు ట్రంప్ అధికారంలోకి రావడానికి కృషి చేసారు. ఎన్నికల తర్వాత అక్రమ వలసదారుల పేరుతో భారతీయులకు సంకెళ్ళు వేసి, యుద్ధ విమానాల్లో వారిని భారత్‌కు పంపించి, ఘోరంగా అవమానించాడు. భారత్‌ను ప్రశంసిస్తూ, మోడీ తన మిత్రుడంటూనే అమెరికా అధ్యక్షుడయ్యాక ట్రంప్ భారత్‌కు వెన్నుపోటు పొడిచాడు.ట్రంప్ చేష్టలను తట్టుకోలేక అతని ఆప్తమిత్రుడైన ఎలాన్ మస్క్ కూడా ట్రంప్‌ను అభిశంసించి, గద్దె దించాలని, జెడి వాన్స్‌ను అధ్యక్ష స్థానంలో నిలబెట్టాలని ప్రయత్నించడం గమనార్హం. భారత్ విషయంలో కూడా ట్రంప్ ధోరణి సముచితంగా లేదు. ప్రపంచంలో పెద్ద ప్రజాస్వామ్య దేశంగా, అత్యధిక జనాభా గల దేశంగా భారత్ తన సార్వభౌమత్వాన్ని, సమగ్రతను కాపాడుకోవడానికి ఎంతో కృషి చేస్తున్నది. ఈ క్రమంలో రష్యా భారత్‌కు అన్ని విధాలా అండగా ఉంటున్నది. చైనా, పాకిస్తాన్, అజర్ బైజాన్, బంగ్లాదేశ్, టర్కీ వంటి దేశాలు భారత్‌పట్ల అకారణ విద్వేషాన్ని ప్రదర్శిస్తున్నాయి. ఒకప్పుడు ఇండో-చీనీ భాయ్‌భాయ్ అంటూనే 1962లో భారత్‌తో యుద్ధానికి తలపడి, భారత్ భూభాగాలను ఆక్రమించి చైనా నమ్మకద్రోహం చేసింది. టిబెట్ బౌద్ధ గురువు దలైలామాకు భారత్ ఆశ్రయమివ్వడమనే అంశంతో చైనా భారత్‌తో యుద్ధానికి దిగిందనే వాదనలో పసలేదు.భారత్‌లోని ఈశాన్య ప్రాంతాన్ని తమ అధీనంలోకి తెచ్చుకోవడమే లక్ష్యంగా నాడు చైనా యుద్ధం చేసింది. చికెన్ నెక్‌గా పిలవబడుతున్న సిలిగురి కారిడార్‌ను వివాదాస్పదం చేసి ఈశాన్య భారతాన్ని మింగేయడానికి డ్రాగన్ దేశం విస్తృతంగా ప్రయత్నిస్తున్నది. భారత భూభాగాలను తమవిగా పేర్లు మార్చుకుంటూ భౌగోళిక పటాలను సృష్టిస్తున్నది. పాక్‌తో అంటకాగుతూ భారత్ సార్వభౌమత్వాన్ని ప్రశ్నిస్తున్నది.ఇక పాకిస్తాన్ విషయం వేరే చెప్పాల్సిన అవసరం లేదు. పాకిస్తాన్ స్వతంత్ర దేశంగా ఏర్పడినప్పటికీ, భారత్‌ను ఇంకా ఉగ్రవాదంతో ఇబ్బందులకు గురిచేస్తున్నది. భారత్‌లో కశ్మీర్ విలీనం రాజా హరిసింగ్ నేతృత్వంలో చట్టబద్ధంగా జరిగినా కశ్మీర్‌లోని కొంత భూభాగాన్ని పాక్ ఆక్రమించుకుంది. అదే పాక్ ఆక్రమిత కశ్మీర్. పాక్ ఆక్రమిత కశ్మీర్ కేవలం ఉగ్రవాదులకు నిలయం.ఇక్కడ నుండే ఉగ్రవాద కార్యకలాపాలను పాక్ కొనసాగిస్తూ, ఎల్ఒసివద్ద కాల్పులు జరుపుతూ, కవ్వింపు చర్యలకు పాల్పడుతూ, ఉగ్రవాదులను కశ్మీర్‌లోకి ప్రవేశపెట్టి, భారత్‌లో అమాయకుల ప్రాణాలను బలితీసుకుంటున్నది. పహల్గాం దారుణ మారణకాండకు ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్‌కు బుద్ధి చెప్పింది.

# పాతాళ గుహ



**ఆబాలగోపాలాన్నీ అలరించిన కాశీమజిలీ కథలను.. 1930వ దశకంలో మధిర సుబ్బన్న దీక్షితులు రచించారు. మణిసిద్ధుడనే యతి కాలినడకన కాశీయాత్ర చేస్తూ.. తన వద్దనున్న మణి సహాయంతో, దారిమధ్యలో అనేక దేశాల విశేషాలు తెలుసుకుని.. గోపాలకుడితో చెప్పిన కథలే ఈ కాశీమజిలీలు. 12 సంపుటాలుగా వచ్చిన ఈ కథల్లో.. ప్రస్తుతం మీరు చదవబోతున్నది 10వ భాగంలోని కథ.కన్యాకుబ్జాన్ని తాళధ్వజుడు అనే రాజు పాలిస్తున్నాడు. అతనికి అనేకమంది కుమారులు ఉన్నారు. వారిలో పెద్దవాడి పేరు వీరవర్మ. రెండోవాడు సుధన్వుడు. పదహారేళ్ల వయసువాడైన వీరవర్మ.. ఒకనాడు తమ్ముడితో కలిసి తండ్రిని చూడటానికి వచ్చాడు.**

"తండ్రీ! నేనిప్పుడు ధనుర్వేదమంతా చదివాను. దాని ఫలం ఎలా ఉంటుందో తెలుసుకోవడానికి దిగ్విజయ యాత్ర చేయాలని అభిలాష కలిగింది. అందుకు మీ అనుమతి కోరుతున్నాను" అని అడిగాడు.
కుమారుని కోరిక విని, వారి తల్లి తల్లడిల్లింది.
"కుమారా! యువరాజుగా పట్టభద్రుడివై ఇంటి వద్దనే సుఖంగా ఉండకుండా.. ఇలా అందరితోనూ కయ్యానికి కాలుదువ్వడం ఎందుకు? దిగ్విజయ యాత్ర అంటే మాటలా!? మహాశూరులతో పోరు చేయాల్సి వస్తుంది. శత్రువులకు జాలి ఉండదు. అయినా జయాపజయాలు దైవాయత్తాలు! బాబూ! యుద్ధానికి పోవద్దు" అని నచ్చజెప్పబోయింది. కానీ, తాళధ్వజుడు కానీ, వీరవర్మ కానీ ఆమె మాటలను అంగీకరించలేదు.
"రేపటి రోజున రాజు కాదగినవాడు ముందుగానే తన వీరపరాక్రమాలను లోకానికి తేటతెల్లం చేయడం అవసరం. దిగ్విజయ యాత్ర తప్పకుండా చేయాల్సిందే! నీకు ఆరునెలలు సమయం ఇస్తున్నాను. నీతో కూడా నీ పెద్ద తమ్ముడైన సుధన్వుడిని తీసుకుని వెళ్లు. చతురంగ బలాలతో తరలి వెళ్లండి. తూర్పుదిక్కున నీ కీర్తిపతాకను ఎగురవేసి రా.. జయోస్తు!" అన్నాడు రాజు.
వీరవర్మ, సుధన్వుడు తల్లిదండ్రులకు నమస్కరించి బయల్దేరారు. తూర్పుదిక్కున ఉన్న అంగ వంగ కళింగ రాజ్యాలలో చొరబడి.. ఆయా పాలకులను శరణాగతులను చేసుకున్నారు. తమ సార్వభౌమత్వాన్ని వారిచేత అంగీకరింప చేశారు. తండ్రి విధించిన గడువు సమీపిస్తుండటంతో ఇద్దరూ ఇంటిముఖం పట్టారు.
సేనలతో కలిసి వస్తూ ఒక అరణ్యం మధ్యలో విడిది చేశారు. అది ఒక రుషిగారి తపోవనం. ఆ సంగతి తెలియని సేనావాహిని.. అది మామూలు అరణ్యమే అనుకుని, చెట్లకొమ్మలను విరిచేస్తూ.. పూలు %--% పళ్లను రాల్చేస్తూ.. అంతా చిందరవందర చేసేశారు.
అంతలో అక్కడికి ఒక మునికుమారుడు వచ్చి, వారిపై ఆగ్రహావేశాలు ప్రదర్శించ సాగాడు.
వీరవర్మ అతనికి నమస్కారం చేసి.. "స్వామీ! ఇది మీ తపోవనమని తెలియక ఇక్కడ విడిది చేశాం. మీరు శాపానుగ్రహ సమర్థులు. మమ్మల్ని క్షమించండి" అని వేడుకున్నాడు.
అప్పుడు శాంతించిన మునికుమారుడు.. "మా గురువుగారు ఇక్కడికి దగ్గరలోనే ఉన్నారు. మీరు ఆ మహాత్ముని వద్దకు వచ్చి, తప్పు ఒప్పుకొని వెళ్లండి. లేకపోతే ముప్పు రాగలదు" అన్నాడు.
ఆ మాటలకు అంగీకరించిన వీరవర్మ.. వినీత వేషాన్ని ధరించి ఒంటరిగా, గురువు వద్దకు వెళ్లాడు. రుద్రాక్షమాలలు ధరించి, భస్మ లేపనుడైన ముని పాదాలకు సాష్టాంగం చేసి.. "మహాత్మా! నేను తాళధ్వజుని కుమారుణ్ని. నా పేరు వీరవర్మ. మా సేన తెలియక మీ తపోవనాన్ని చిందరవందర చేసింది. మీరు ప్రసన్నులై, మా తప్పు మన్నించాలని కోరుతున్నాను" అన్నాడు.
"నువ్వు తాళధ్వజుని కుమారునివా?! మీరెవరో తెలియక మా శిష్యుడు మిమ్మల్ని అదిలించినట్లు ఉన్నాడు. పోనివ్వు. ఇదీ మంచిదే! ఈపూట మా ఆతిథ్యం స్వీకరించి, రేపు వెళ్లవచ్చు" అన్నాడు ఆ ముని. దాంతో వీరవర్మ మనసు తేలికపడింది.
"రాకుమారా! అదే నా తపోవన శైలం. ఎన్నెన్నో అద్భుతాలకు నిలయం. ఆ కొండమీదనున్న గుహలో నిలిచి చూస్తే ఇంద్రాది దిక్పాలకుల నగరాలు కనిపిస్తాయి. ఇంకా ఆ కొండపైన అనేక వినోదాలు ఉన్నాయి. నా శిష్యుడు నీకవన్నీ చూపిస్తాడు. వెళ్లి చూసి రా.. ఈలోగా భోజనాదికాలు సిద్ధం చేయిస్తాను" అని చెప్పాడు ముని.
వీరవర్మకు మనసులో ఇష్టం లేకపోయినా, కాదంటే మునిగారికి ఎక్కడ కోపం వస్తుందో అని ఒప్పుకొన్నాడు. తన తమ్ముణ్ని, సేనలను అక్కడే విడిది చేయమని చెప్పి.. శిష్యుడితో కలిసి కొండపైకి మెట్ల మార్గంలో వెళ్లాడు. శిష్యుడు ఆ పర్వతం మీద అనేక వింతచెట్లను, పూలను చూపిస్తూ ఒక గుహ వద్దకు తీసుకువెళ్లాడు. దానిముందు ఒక గోపురం ఉంది. పెద్దపెద్ద కవాటాలు మూసి ఉన్నాయి.
"ఏమిటిది స్వామీ! ఏదైనా సౌధద్వారమా.. గుహాముఖమా? దీనిలో ఎవరైనా ఉన్నారా?" అని అడిగాడు వీరవర్మ.
అందుకు మునికుమారుడు.. "మా గురువుగారు చెప్పిన గుహ ఇదే! దీనిలోకి వెళ్తే దిక్పాలకుల నగరాలు కనిపిస్తాయి. రాకుమారా! ఈ తలుపులు బలశాలులు కానీ తీయలేరు. కొంచెం సాయంపట్టు" అన్నాడు.
వీరవర్మ అతణ్ని తప్పుకోమని చెప్పి, ఒక్కతోపుతో తలుపులు తెరిచాడు. లోపల విశాలంగా ఉంది. గోడలు చిత్ర విచిత్రమైన ప్రతిమలతో నింపి ఉన్నాయి.
"స్వామీ! ఈ బొమ్మలే దిక్పాలకులా?!" అని ప్రశ్నించాడు వీరవర్మ.
"కాదు రాజపుత్రా! అదుగో.. ఆ బల్లమీద నిలబడి చూస్తే ఆ విశేషాలన్నీ కనిపిస్తాయి. దానినెక్కి చూడు" అని చెప్పాడు మునికుమారుడు.
వీరవర్మ ఒక్క ఉదుటున బల్లపైకి ఎక్కాడు. అంతలో పక్కనే అమర్చిన మీట ఒకటి గుబేలుమని సడలింది.
ఆ బల్ల భూగర్భంలోకి జారిపోసాగింది. అదో పెద్ద సొరంగం. గుండ్రంగా, నునుపుగా.. పట్టుకోవడానికి ఏ ఆధారం లేకుండా ఉంది. కన్ను పొడుచుకున్నా ఏమీ కనిపించని చీకటి.
అంతూదరీ ఏమీ లేని అగాధంలో పడిపోతున్నాడతను. గట్టిగా అరిచినా ప్రయోజనం ఏమీ కనిపించలేదు. తల తిరుగుతున్నది. ఏమీ ఆలోచించ లేకపోతున్నాడు. కొంతసేపటికి స్మృహతప్పింది.ఆ బల్ల అలా ఎంతసేపు అగాధంలోకి జారిపోయిందో తెలియదు. చివరికి అతడున్న రాతిబల్ల రెండుగా విడిపోయింది. వీరవర్మ ఒక ఇసుక పరుపుమీద పడ్డాడు. అక్కడొక రాక్షసుడు ఉన్నాడు. ప్రాణం కడబట్టి ఉన్న వీరవర్మ నెత్తిమీద ఒక గదతో మోదబోయాడు. అంతలో లంబోదరి అనే రాక్షసి వచ్చింది.
"ఆగు.. ఆగరా కుంభా! ఆ మానవుణ్ని చంపవద్దు" అని వారించింది.
"దేవీ! ఈ కళేబరంలో ఇంకా ప్రాణం ఉంది. వీణ్ని పూర్తిగా చంపి రాజుగారి వంటశాలకు తీసుకుపోవాలి కదా!" అని ప్రశ్నించాడు కుంభుడు.
దానికి లంబోదరి.. "కుంభా! మన సేనాని నరాంతకుల వారి ఇల్లాలిప్పుడు చూలాలిగా ఉన్నది. ఆమెకు పాపం తాజా నరమాంసం తినాలని కోరికగా ఉందట. ఎల్లుండే ఆవిడగారి సీమంతం. ఆనాటికి ఎలాగైనా తాజా మాంసం సంపాదించమని నరాంతకుల వారు నన్ను ఆదేశించారు. వీణ్ని అక్కడికి పంపిద్దాం. కానీ, ఇప్పుడే చంపితే ఎల్లుండికి శవం కుళ్లిపోతుంది. అందువల్ల వీణ్ని ఇలాగే తీసుకుపోయి వారికి అప్పగించు. నీకు మంచి బహుమానం దొరుకుతుంది. రాజుగారు కనుక అడిగితే, ఇవాళ ఏ కళేబరమూ శిలాయంత్రం నుంచి పడలేదని చెప్పుకో!" అని బోధించింది.
కుంభుడు సరేనంటూ వీరవర్మను ఒక తట్టలో వేసుకుని, నెత్తిన పెట్టుకుని బయల్దేరాడు.
ఆ రాజ్యాన్ని పాలించే రాక్షసరాజు పేరు వజ్రకంఠుడు. అతని కూతురు పద్మసేన. ఆమె తన చెలికత్తె అయిన ద్విజటతో కలిసి, ఉద్యానంలో విహరించి ఇంటికి తిరిగి వెళ్తున్న సమయంలో.. దైవవశాత్తూ వీరవర్మను తట్టలో పెట్టుకుని వెళ్తున్న కుంభుడు కనిపించాడు. రాజకుమారిని చూడటంతోనే కుంభుడు పక్కకు తొలగిపోవడానికి ప్రయత్నించాడు. అతని వాలకం కనిపెట్టిన రాజపుత్రిక.. అనుమానంతో దగ్గరికి పిలిచింది.
"ఎవరు నువ్వు? ఆ గంపలో ఏముంది? నీ ముఖం చూస్తుంటే ఏదో దాస్తున్నావని తెలుస్తున్నది. నిజం చెప్పు" అని నిలదీసింది పద్మసేన.
వాడు గజగజా వణుకుతూ.. "తల్లీ! నేను మీ దాసుణ్ని. శిలాయంత్రాన్ని కాపాడే లంబోదరికి అనుచరుణ్ని. ఆమె చెప్పిన పనినే నెరవేరుస్తున్నాను" అని చెప్పాడు."ఆ తట్టలో ఏముందో చూపించు!?" అని అడిగింది పద్మసేన.
ఆ రాక్షసుడు గంప కిందపెట్టాడు. పైమూత తీశాడు.
మేలిమి బంగారు వర్ణంలో మెరిసిపోతున్న వీరవర్మను చూసి పద్మసేన కన్నులు విప్పారాయి. అతని అవయవ సౌష్టవం అచ్చెరువు కలిగించింది.
"అయ్యయ్యో! ఇతనింకా ప్రాణంతోనే ఉన్నట్లున్నాడు. వీణ్ని ఇలా నొక్కిపెట్టావేమిరా?! బయటికి తీయి" అని ఆజ్ఞాపించింది.
కుంభుడు అతణ్ని తట్టలోనుంచి బయటికి తీశాడు. రాకుమార్తె అశ్వశకటంలో పడుకోబెట్టాడు."ఓరీ! రాజుగారు తినాల్సిన మాంసాన్ని నువ్వు వేరేచోటికి తరలించబోయావు. ఇదెంత పెద్ద అపరాధమో తెలుసా?! మా రాకుమారి మంచిది కాబట్టి నీకు ఆపద గడిచింది. ఈ విషయం ఎక్కడా చెప్పకు" అని కుంభుణ్ని బెదిరిస్తూ శకటాన్ని ముందుకు పోనిచ్చింది పరిచారిక ద్విజట.
ఇద్దరూ కలిసి వీరవర్మను అంతఃపురంలోకి చేర్చారు. అతని ఒంటికి చమురు పట్టించి.. సందులు కదిలించారు. వేడినీళ్లతో కడిగారు. మెత్తని శయ్యపైకి చేర్చి.. గోరువెచ్చని పాలను కొద్దికొద్దిగా పట్టించారు.అలా ఎన్నిరోజులు సేవలు చేశారో తెలియదు. చివరికి అతనికి స్మృహ వచ్చింది.తన పక్కనే ఉన్న పద్మసేనను చూసి.. "నేనెక్కడున్నాను.. సుకుమారీ! నువ్వెవరు? ఇది స్వర్గమా!? నీవు అప్సరవా!?" అని ప్రశ్నించాడు.అందుకు పద్మసేన నవ్వి.. "ఆర్యా! ముందుగా మీరెవరో తెలియచేయండి. తరువాత మా గురించి చెబుతాను" అన్నది."నేను భూలోకవాసిని. తాళధ్వజుని కుమారుణ్ని. నన్ను వీరవర్మ అంటారు. దిగ్విజయ యాత్రనుంచి తిరిగి వస్తూ ఒక మునీశ్వరుని శాసనం ప్రకారం చిత్రకూటమెక్కి, భూగర్భంలోకి జారిపోయాను. నాకు అంతవరకే జ్ఞాపకం ఉంది. తరువాత ఏం జరిగిందో తెలియదు. అతను నిజమైన మహర్షే అయితే.. ఇది దిక్పాలకుల నగరాల్లో ఒకటి కావాలి. నువ్వు దేవకన్యవు కావాలి" అని పలికాడు వీరవర్మ.
"రాజపుత్రా! నువ్వు మోసపోయావు. ఇది ఊర్ధ్వలోకం కాదు. సప్త పాతాళ లోకాలలో మొదటిదైన అతల లోకం. దీని పాలకుడైన వజ్రకంఠుడు మా తండ్రి. ఆయన భూలోకంలో ఒక బోనువంటి యంత్రాన్ని ఏర్పాటుచేశాడు. అక్కణ్నుంచి ఇక్కడివరకు ఒక సొరంగాన్ని తవ్వించాడు. దానికి అలంబసుడనే రాక్షసుణ్ని కాపలాగా నియమించాడు. వాడు మునివేషం ధరించి, అక్కడికి వచ్చే మనుషులను ఆ యంత్రంలో ఎక్కించి, సొరంగంలో తోస్తాడు. అందులో పడినవారు సగం ప్రాణం కోల్పోయి, ఈలోకాన్ని చేరుకుంటారు. అలా పడ్డ మానవులను మావాళ్లు వండుకు తింటారు" అని వివరంగా చెప్పింది పద్మసేన.ఆ మాటలు నమ్మశక్యంగా అనిపించలేదు వీరవర్మకు.
"నువ్వు రాక్షస స్త్రీవా?! ఇంత సుకుమారంగా ఉన్నావు. పైగా నామీద దయచూపించి, బతికించావు ఎందుకు?!" అని ప్రశ్నించాడు.
"నా తండ్రి రాక్షసుడే కానీ, మా తల్లి అప్సరజాతికి చెందినది. నాకు రాక్షసజాతి అంటే సుతరామూ ఇష్టం లేదు. మావాళ్లు నాకు స్వయంవరం చాటించారు. రేపో మాపో పెళ్లికొడుకులు నాకోసం రానున్నారు. కానీ నేను మిమ్మల్ని చూడగానే వరించాను" అని చెప్పి తలవంచుకుంది పద్మసేన.
కొద్దిసేపటివరకు వీరవర్మ ఏమీ మాట్లాడ లేకపోయాడు. కొద్దిసేపటి తరువాత మంచం మీదనుంచి లేచి కూర్చున్నాడు.
"సుందరీ! నేనిక్కడికి వచ్చి సుమారు ఎన్ని రోజులై ఉంటుంది?" అని ప్రశ్నించాడు.
"మీ కాలమానానికి మా కాలమానానికి సుమారుగా పక్షం రోజుల తేడా ఉంటుంది. మా కాలమానం ప్రకారం రెండురోజుల కిందటే మిమ్మల్ని ఇక్కడికి తీసుకువచ్చాను" అని చెప్పింది పద్మసేన.
"అలా అయితే ఆ బిలంలో పడి ఎన్నిరోజులు కిందికి జారానో కదా!".. స్వగతంగానే పైకి అనుకున్నాడు వీరవర్మ.
సరిగ్గా అదే సమయానికి.. వీరవర్మ సోదరుడైన సుధన్వుడు శిలాయంత్రంపై జారి, ఇసుక పరుపుమీద పడ్డాడు. వెంటనే జాగరూకుడైన కుంభాసురుడు రాతిగదతో సిద్ధమయ్యాడు. ఇది వరకు లాగానే లంబోదరి వాణ్ని వారించింది. "ఒరేయ్! వాడు ప్రాణాలతో ఉన్నాడో లేదో చూడు" అన్నది.

# తీకు తీర లేవరా..

పంద్రాగస్టుకు వర్షం అడ్డొచ్చేది కనుక.. మా బళ్లో జనవరి 26 వేడుకలు గొప్పగా చేసేవారు. తరువాతి రోజుల్లో స్కూల్ డేనూ బాగా జరిపేవారు. వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, పాటల పోటీలు.. వారంరోజుల ముందునుంచీ జరిగేవి. ఆటల పోటీలు కూడా అంతే! రెండు వారాల ముందునుంచే హడావుడి మొదలయ్యేది.మాబడిలో విద్యార్థుల సంఖ్య పెరగడంతో.. మెయిన్ బిల్డింగ్ సరిపోయేది కాదు. ఊరివాళ్ల సహకారంతో నిర్మించిన ఓ పొడవాటి గుడిసెలో ఎనిమిదో తరగతి రెండు సెక్షన్లూ జరిగేవి. బయటి ప్రపంచం కనిపించేది గనుక మాకూ ఆ గుడిసే అద్భుతంగా ఉండేది. ఓ పొడవైన గుడిసెలో ఇండోర్ పోటీలు జరిగేవి. పోటీలు అయ్యేటప్పుడు మాకు మధ్యాహ్నం క్లాసులు ఉండేవి కావు. లంచ్ అవగానే.. ఆటలు మొదలు పెట్టేవారు. పోటీల విషయానికొస్తే ఒక్క పాటల్లో తప్ప.. నేను అన్నిట్లో పేరు ఇచ్చేదాన్ని. ఇలా అనేకంటే.. ముందు మా టీచర్లే నాపేరు రాసేవారు. వ్యాస రచన, వక్తృత్వ పోటీల్లో నాకే ఫస్ట్ ప్రైజ్ వచ్చేది. పోటీలున్న రోజుల్లో క్లాసులు పెద్దగా జరిగేవి కావు గనుక, లంచ్ అవర్లో ఇంటికి వచ్చి మరికొంత సేపు బిందాస్‌గా గడిపేవాళ్లం.
ఓసారి ఇలాగే ఇంటికి వచ్చాం. అక్క తొమ్మిది, నేను ఎనిమిదో తరగతిలో ఉన్నాం. అక్క స్నేహితులందరూ ఇంటికొచ్చారు. అమ్మ పెట్టిన కిచిడీ తిని.. ఇంటి వెనుక పెరట్లోకి దౌడు తీశాం. నేను నా సహజ లక్షణం ప్రకారం జామచెట్టు ఎక్కాను. ఆ చెట్టు ఏడాది పొడవునా విరగకాసేది. అక్క ఫ్రెండ్స్ అందరికీ పండ్లు తెంపి కిందికి విసిరేశాను. అందరూ కబుర్లు చెప్పుకొంటూ దూరంగా ఉండగా.. ఒక్క రోజారాణి అనే పక్కూరి అమ్మాయి మాత్రం ఆ చెట్టు కిందినుంచి కదల్లేదు. "రమా! నువ్వు చెట్టు దిగేదాన్క ఇక్కడ్నే ఉంట తియ్యి" అని నన్ను సంతోషపెడదామని చూసింది. నేనేం ఉబ్బిపోలేదు. "ఏంగాదు తియ్యి. నేను ఈ చెట్టు రోజుకు పదిసార్లు ఎక్కుత, దిగుత. కావాల్నంటే నువ్వు కూడా పో అక్కా!" అన్నాను. అక్క ఫ్రెండ్స్‌ను మనం కూడా 'అక్కా!' అనుట ధర్మమే కదా! ఆమె వదల్లేదు. అవీ ఇవీ మాట్లాడి చివరికి "రమా ఇవ్వాళ ఉపన్యాస పోటీల ఏం మాట్లాడుతవోయ్!" అని అడిగింది. అలాంటి విషయాల్లో నా సోయిలో నేనుండను. అడిగింది కదా.. అని నేను ప్రిపేర్ అయిన మ్యాటర్ అంతా నోటికి చెప్పేశాను. ఆ తరువాత చూడమని నా నోట్‌బుక్ కూడా ఆమెకు ఇచ్చాను. "అబ్బ! మంచిగ ప్రిపేర్ అయినవు గదబ్బా! నీకే ఒస్తది ఫస్ట్‌ప్రైజ్!" అని నన్ను మెచ్చుకున్నది. ఆ తర్వాత స్కూల్‌కి వెళ్లాం. మధ్యాహ్నం ఒంటిగంటకు వక్తృత్వ పోటీ మొదలైంది. అంశం.. 'స్వాతంత్ర్యోద్యమంలో నా అభిమాన దేశ నాయకుడు' అనుకుంటా. ముందు పదో తరగతి వాళ్లు, తరువాత తొమ్మిదో తరగతి వాళ్లు, ఆ తరువాత మా వంతు.. అంటే ఎనిమిదో తరగతి. కొందరు కాగానే.. 'రోజారాణి, నైన్త్ ఏ' అని పిలిచారు. వెంటనే మన సోదరి నడుచుకుంటూ వెళ్లి, మొత్తం నా పాయింట్స్ అన్నీ.. వరుసక్రమం కూడా మార్చకుండా చెప్పేసింది. గాంధీ మహాత్ముడు.. దక్షిణాఫ్రికాలో రైలు పెట్టెలోనుంచి బయటికి వెళ్లగొట్టబడటం, స్వదేశానికి రావడం, సహాయ నిరాకరణోద్యమం, దండి మార్చ్, రౌండ్ టేబుల్ సమావేశాలు, సత్యాగ్రహం, సబర్మతి ఆశ్రమం, అహింసే ఆయుధం.. ఇలా చెబుతూ పోతుంటే నేను తెల్లబోయి, ఆశ్చర్యపోయి, దిగ్భ్రాంతి చెంది.. ఎన్ని పర్యాయ పదాలున్నాయో అవన్నీ పొంది.. విభ్రమతో చూస్తూ ఉండిపోయాను. ఈ లోగా మనకూ కొద్దిమంది ద్రోణాచార్యులు ఉంటారు కదా! ఆ ముందు రోజు క్లాస్‌లో నేను చెప్పిందంతా ఆమె మాట్లాడుతుంటే.. 'అరె! రమ స్పీచ్ ఈమె మాట్లాడుతున్నదేంది?!' అనుకున్నారట. గాంధీ గురించి నేను చెబుదామనుకున్నవి ఇంకేమీ మిగల్లేదు. ఇంక నా బొంద.. నేనేం చెబుతాను? చెప్పినా ఆమె చెప్పిన తరువాత అవే చెబితే నాది కాపీ అవుతుంది. నాకు ఒకటే టెన్షన్! నేనేం చెప్పినా మా టీచర్లు.. 'ఇదేనా నువ్వు నేర్చుకున్నది?' అంటారేమోనని. అంత ఇదిలోనూ నాకు రోజారాణి తెలివికీ, జ్ఞాపకశక్తికీ ముచ్చటేసింది.నాకు ఒక్క ఇరవై నిమిషాలే టైం మిగిలింది. ఒక్క వేలు చూపించి బయటికి వచ్చి.. మాదే కాక పై తరగతులవాళ్ల ఉపవాచకాలు (నాన్ డిటైల్డ్ బుక్స్) కూడా తెచ్చుకుని 'ఝాన్సీ లక్ష్మీబాయి' గురించి కొంత సమాచారం సంపాదించాను. నా జన్మనామం ఝాన్సీ మరి! నా పేరు పిలవడానికి కొద్దిగా ముందు వచ్చి కూర్చున్నాను. నా పేరు పిలవగానే వెళ్లి ఝాన్సీ రాణి గురించి మాట్లాడాను. ఆమె పేరు మనూ తంబే అనీ, యుద్ధవిద్యలు నేర్చుకోవడం, భర్త చనిపోవడం, కొడుకును వీపుపై కట్టుకుని యుద్ధానికి వెళ్లడం.. ఇలా అప్పటికప్పుడు నేర్చుకున్నవన్నీ మాట్లాడేశాను. మొత్తానికి ఏదో 'కలిపి కొట్టరా కావేటి రంగా!' అన్నట్టయింది నా పని. చివరికి నాకు సెకండ్ ప్రైజ్ వచ్చింది. ఆ తరువాత మా అభిమాన గురువు వరదారెడ్డి సార్ నిజనిర్ధారణ జరిపి, విషయమంతా తెలుసుకున్నారు. ఆ అమ్మాయిని పిలిచి మందలించారు. పాపం.. ఆమెకు ప్రైజ్ కూడా రాలేదు. నన్ను పిలిచి.. "ఎందుకురా! అడిగినోళ్లకు, అడుగనోళ్లకుఅందరికీ చెప్పుడు? ఇప్పుడు జూడు, ఆ పిల్ల జెయ్యంగ నీకు ఫస్ట్ ప్రైజ్ రాకుండ బాయె! ఇంకొకసారి జెప్పినవంటే చూడు!" అని కోప్పడ్డారు. నేను ఏమాత్రం పశ్చాత్తాపం చెందకుండా.. "మనకు తెల్సింది నలుగురికి చెప్పాల్నని మీరే చెప్పిన్రు గద సార్!" అన్నాను. "నీ ఖర్మ!" అని తల కొట్టుకున్నాడు ఆయన. మా అక్క రోజారాణికి క్లాస్ పీకిందట. 'ఎహె! నేను రమను ఉత్తగనే అడిగిన! నేను కూడ శాన రాసుకొని నేర్చుకున్న!' అన్నదట. "ఎందుకు చెల్లే! నువ్వు నన్ను పిలిస్తె అప్పుడే దాన్ని మాతోపాటు దూరంగ తీసుకొని పోదును!" అని అక్క నన్ను కూడా తగురీతిలో మందలించింది. నేను అలాంటప్పుడు.. 'స్పీచ్ ఈజ్ సిల్వర్, సైలెన్స్ ఈజ్ గోల్డ్!' సూక్తిని పాటిస్తూ, వీలైనంత అమాయకంగా మొహం పెట్టి మాట్లాడకుండా ఉంటాను.



# దెబ్బకు దెబ్బ



మొగులుమీది పల్లెల ముప్పై ఇండ్లు ఉంటయి. అన్ని ఇండ్లకు ఒక్కటే కిరాణ దుకునం ఉంది. ఆయినె ఆడింది ఆట.. పాడింది పాట.. శెప్పింది ధర.. ఇచ్చిందే మాలు! ఆయినెను మాట అనడానికి లేదు. అట్లని సామాను కొనకుంట ఉండలేరు. ఆని ఇకమతులు.. జోకుట్ల గోల్‌మాల్ అన్ని దెలిశినా.. ఒక్కటే దుకునమాయె! ఊరోల్లంత గప్‌చిప్‌గ ఉందురు. కాదంటె ఉప్పుకారం గొనాల్నన్నా అడివిలకెల్లి ఆరేడు కోసులు నడిశి పోవాలె. ఆ ఊల్లెనే రాయబోసు అనే ఒక ముసలాయినె గూడ ఉంటుండె. ఆయినెకు జెరంత కండ్లు మస్కమస్క గనిపిత్తయి గని.. సర్వం దెల్శినోడు. సర్వం జూశినోడు. రెండు మూడు బర్లున్నయి.
పాలు, పెరుగు అమ్ముకుంట ఆల్ల కుటుంబం బతుకుతాంది. దీలె పండుక్కు పోలెలు జేసుకుందామని కొత్త కోడలు పిల్ల అడిగితే.. బెల్లం దెద్దామని దుకునంకు వోయిండు రాయబోసు. రాయబోసుకు కండ్లు జరంత మస్కగ కనిపిత్తయని దుకునపాయినెకు దెలుసు. కిలో బెల్లం ఇయ్యిమంట రాయబోసు అడుగంగనే.. కండ్లు కనవడయని ముప్పావు కిలో బెల్లం జోకి, కిలో అంట ఇచ్చిండు. రాయబోసు వోతుంటే.. "తాతా! పండుక్కు ఇంట్ల నెయ్యడుగుతాండ్లు! ఓ కిలో అంత నెయ్యి వంపు" అంట జెప్పిండు. "అట్లనే!" అంట రాయబోసు ఇంటికి వోయి.. నెయ్యి జోక్కొని దెచ్చిచ్చిండు. నెయ్యి గిన్నెను కాంటకేశిన దుకునపాయినె.. "అగో! గిది ముప్పావు కిలోనే ఉంది" అనంగనే, "మా ఇంట్ల బాట్లుగీట్లు ఉంటయా బిడ్డా! నువ్విచ్చిన బెల్లానికే మా కోడలు ఎత్తుగట్టి నెయ్యిచ్చింది. బెల్లం కిలంతుంటె నెయ్యి గూడ కిలంతనే ఉంటది" అంట జెప్పిండు. తేలు గుట్టిన దొంగోలె.. నోరు మూస్కొని రాయబోసుకు పైసలిచ్చిడు దుకునపాయినె.

# మలంగి.. మనసాగదండి! వారాంతంలో..





తెలంగాణకు దక్షిణాన ఉన్న నల్లమల అడవులు ఎంతటి అందమైనవో.. ఉత్తరాన విస్తరించిన కెరమెరి కొండలూ అంతే సుందరమైనవి. ఆదిలాబాద్-కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో విస్తరించిన గిరులు నిండా తరులతో అలరిస్తాయి. ఈ గుట్టల్లో ఓ భాగం మలంగి గిరులు. ఆసిఫాబాద్ జిల్లా జైనూరు మండల పరిధిలో విస్తరించి ఉన్న మలంగి కొండలు.. పచ్చదనంతో, నీటి చెలమలతో వేసవిలోనూ వ'సంతసాన్ని' కలిగిస్తాయి.

మలంగి లోయ గిరిజనుల ఆధ్యాత్మిక కేంద్రం. దశాబ్దాల కిందట ఫూలాజీ బాబా ఏళ్లకేళ్లు తపస్సు చేసిన ప్రాంతమిది. బాబా సిద్ధి పొందిన ప్రదేశానికి నేటికీ భక్తులు వస్తుంటారు. పట్నాపూర్ నుంచి మలంగి వరకు లోయమార్గంలో సాగే నాలుగు కిలోమీటర్ల ప్రయాణం ఓ అద్భుతం. రెండు గుట్టలు ఎక్కి దిగడంతో కలిగే అలసట.. అక్కడక్కడా తారసపడే జలపాతాలను చూడటంతో మాయం అవుతుంది. అందమైన నాలుగు జలపాతాలు 10 నుంచి 15 అడుగుల ఎత్తు నుంచి దూకుతూ చేసే నాట్యం నయన మనోహరంగా ఉంటుంది. ఈ కొండల నడుమ నేలంతా ఈనిందా అన్నట్టుగా పచ్చని పంటలు కనిపిస్తాయి.కాశీకుండం..లోయలో నడవలేని వాళ్లు రోడ్డు మార్గంలో మలంగి క్షేత్రానికి చేరుకోవచ్చు. దారంతా ఎగుడు దిగుడులతో ఉన్నా.. కొండల మధ్య పాములా వంకర్లు తిరుగుతూ గమ్యానికి దారితీస్తుంది. ఈ మార్గంలోనే పలకరిస్తుంది మలంగి వాగు. మండు వేసవిలోనూ నిండుగా ప్రవహిస్తూ ఆశ్చర్యం కలిగిస్తుంది. వాగుపై ఉన్న మడుగు జలక్రీడలకు వేదికగా నిలుస్తుంది.

అక్కడక్కడా ఉండే ద్వీపాలపై ఫూలాజీ బాబాకు సంబంధించిన పవిత్ర స్థలాలు దర్శనమిస్తాయి. ఇక్కడికి సమీపంలోనే బాబా ప్రార్థనా మందిరం ఉంటుంది. ఇంకాస్త ముందుకు వెళ్తే పట్నాపూర్ నుంచి వచ్చే కాలినడక మార్గం కలిసే చోటు వస్తుంది. ఇక్కడ వాగు మలుపును గంగా సంగమ స్థలంగా భావిస్తారు గిరిజనులు. సమీపంలో ఉండే కుండాన్ని కాశీకుండంగా భావించి పవిత్ర స్నానాలు ఆచరిస్తారు. తర్పణాలు విడుస్తుంటారు. భక్తితో బాబాను ఆరాధిస్తూనే.. ప్రకృతిలోని ప్రశాంతతను ఆస్వాదిస్తారు. మధురమైన జ్ఞాపకాలతో తిరుగు ప్రయాణం అవుతారు.

పట్నాపూర్ మలంగి క్షేత్రం దర్శించడానికి హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వెళ్లే మార్గంలో ప్రయాణించి గుడిహత్నూరుకు చేరుకోవాలి. అక్కడి నుంచి ఉట్నూరు (38 కి.మీ) వెళ్లి.. హస్నాపూర్ మీదుగా పట్నాపూర్ (25 కి.మీ.) చేరుకోవచ్చు. బస్సులు, ప్రైవేట్ వాహనాలు అందుబాటులో ఉంటాయి. బాబా ఆశ్రమం నుంచి మలంగి క్షేత్ర పరిసరాలన్నీ చుట్టి రావొచ్చు. బాబా జయంతికి..ఫూలాజీ బాబా తపస్సు ఆచరించిన ప్రాంతం కావడంతో.. మలంగి లోయను పవిత్రంగా భావిస్తారు గిరిజనులు. మలంగి వాగు ఆవలి ఒడ్డున బాబా తపస్సిద్ధి పొందిన ప్రదేశం ఉంటుంది. ఏటా బాబా జయంతి (ఆగస్టు 30), గురు పౌర్ణమి, మహాశివరాత్రి సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు ఇక్కడికి తరలి వస్తారు.

## కొత్తగా: కునుకులో

# కదలిక లేదిక



దూర ప్రయాణాల్లో కునుకమ్మ ఇట్టే దరి చేరుతుంది. అలా నిద్రలోకి జారుకోగానే.. తల పక్కకు ఒరుగుతుంది.. చప్పున మెలకువ వచ్చేస్తుంది. పోనీ కాసేపు భుజం వాలుద్దామనుకుంటే.. పక్కసీట్లో అపరిచితుడు కన్నెర్ర చేస్తుంటాడు. ఆ సీట్లో స్నేహితుడున్నా.. ఇంట్లోవాళ్లున్నా.. కస్సుబుస్సులు తప్పవు. ప్రయాణం పూర్తయ్యే సరికి చాలీచాలని నిద్రతో తలపట్టేసినట్టు అవుతుంది. ఈ సమస్యకు పరిష్కారం హెడ్‌రెస్ట్ కవర్. కారులో, బస్సులో, విమానంలో దీన్ని వాడుకోవచ్చు. సీటుకు దీనిని అమర్చి అందులో తల దూర్చితే సరి. తల ఏ పక్కకు ఒరిగినా.. పట్టు జారకుండా చేస్తుంది. దీంతో ఏ కదలిక లేకుండా కునుకు తీసేయొచ్చు. కళ్లపై వెలుతురు పడకుండా కవర్ చేసుకోవచ్చు కూడా. ఆన్‌లైన్ మార్కెట్‌లో ఇవి దొరుకుతున్నాయి. ధర రూ.500 నుంచి మొదలవుతోంది.

# సముద్రమట్టం.. సమాన ప్రాంతం





చుట్టూ సముద్రం.. కనుచూపు మేర నీరు.. మేఘాలను తాకే అలలు.. అందమైన ద్వీపం. ఇన్ని ఆనందాల నడుమ కొన్ని అనివార్యాలు కూడా ఉంటాయి. కిరిబటి సముద్ర తీర ప్రాంతంలో ఉన్న ఒక పట్టణం. పసిఫిక్ మహా సముద్రానికి మధ్యలో 33 సముద్ర దీవులు, పగడపు దిబ్బలు కలిగిన అదుతే దీవి.ఆకాశం నుంచి మొదలు నేలపై ఉన్న సముద్రపు నీళ్లు కూడా నీలిరంగు వర?ంలో ఉంటాయి. మధ్యన ఆకుపచ్చ అందాలతో చెట్లు ఏదో పెయింటింగ్ వేసినంత అదుతేంగా దర్శనమిస్తాయి. 2100 నుంచి ఈ ప్రాంతంలో మనుషుల సంచరిస్తున్నాయి. ఇక్కడ ప్రాణుల మనుగడ సాగుతుందని తెలుస్తుంది. సముద్రపు అంచున గోడలా ఉన్న ఈ నగరం సముద్ర అలల తాకిడికి శిథిలావస్థకు చేరుకున్నది. దాంతో అక్కడ నివాసం ఉండే జనాలు వివిధ ప్రాంతాలకు వలస వెళ్లిపోయారు. ఇప్పుడు అక్కడ చూడడానికి ఏమీ లేకున్నా బాగుంటుంది. ప్రక ృతి విపత్తుల వల్ల ఆ ప్రాంతం అంతా జలమయం అయి ఛిన్నాభిన్నం అయిపోయింది. అక్కడ ప్రజల శ్రమ ఫలితంగా ఆ ప్రాంతం మళ్లీ పూర్వ స్థితికి వచ్చింది. ప్రపంచంలో సూర్యుణి? మొదట ఇక్కడి వాళ్లు మాత్రమే చూడగలరు. కిరిబటి ప్రపంచంలోనే ఒక వింతైన సముద్ర దీవి. ఇప్పుడా ప్రాంతం అంతా టువాలుగా మారిపోయింది. అక్కడి ప్రభుత్వం ప్రజలకు ధైర్యాన్నిస్తూ పర్యాటకాన్ని, ఉపాధిని పెంచుతున్నది. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా వంటి దేశాలతో కలిసి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నది. ఇవన్నీ పక్కన పెడితే ఈ ప్రాంతం సముద్ర మట్టానికి సమానంగా ఉంటుంది.

# నూటొక్క సొరంగాల అద్భుతం

ఒకవైపు నల్లమల కొండల అందాలు.. ఇంకోవైపు ఆహ్లాదకరమైన వాతావరణం. ఈ పైపై అందాలను సవాలు చేస్తూ వెలిసిన భారీ బిలం. అందులోనే ఆలయాలు. అందులోనే కోనేరులు. అంతుచిక్కని రహస్యాలు. గుంటూరు జిల్లా పిడుగురాళ్ల సమీపంలో ఉన్న గుత్తికొండ బిలం విశేషాలివి.గుత్తికొండ బిలం ప్రకృతి అదుతేం. 101 సొరంగాలతో ఉంటుంది. ఇవి యుగాల కిందట ఏర్పడినవని చెబుతారు. వీటిలో నూటొక్క కొలనులు ఉన్నాయంటారు. గుర్తించినవి మాత్రం ఆరేడే! చీకటి గుహలో ఉన్నా.. కొలనుల్లోని నీరు స్వచ్ఛరేగా ఉండటం విశేషం. కొలను అడుగు భాగం కనిపించేంత పారదర్శకంగా నీళ్లుంటాయి. చీకటి మల్లయ్య స్వామి గుడి బిలంలోనే ఉంటుంది. కొలనులో స్నానం ఆచరించి మల్లయ్యస్వామిని దర్శించుకుంటారు భక్తులు. ఆధ్యాత్మిక యాత్ర మాత్రమే కాదు ఇది. విచిత్రమైన బిలం.. అందులో సొరంగాలు.. పర్యాటకులను ఆశ్చర్యపరుస్తాయి. కొన్ని సొరంగాలు శ్రీశైలం, అమరావతి, తిరుపతి, అహోబిలం, చేజర్లకు దారితీస్తాయని చెబుతారు. శాలివాహన రాజుల కాలంలో గుత్తికొండ బిలం బాగా వెలుగులోకి వచ్చింది. ఈ క్షేత్రాన్ని దక్షిణకాశీగా పిలిచేవారు. కొండపై అమ్మవారి ఆలయంతో పాటు భరతమాత గుడి ఉంది. పల్నాటి యుద్ధం తర్వాత బ్రహ్మనాయుడు ఈ బిలంలోనే తపస్సు చేసి దేవుడిలో ఐక్యమయ్యాడని స్థానిక కథనం. బిలంలోని ఓ సొరంగానికి బ్రహ్మనాయుడి పేరు పెట్టారు. ఆషాఢ మాసంలో వచ్చే తొలి ఏకాదశి, శివరాత్రి సందరరేగా గుత్తికొండకు భక్తులు భారీగా తరలి వస్తారు.

చేరుకునేదిలా..

గుంటూరు నుంచి పిడుగురాళ్లకు వెళ్లాలి. అక్కడి నుంచి జానపాడు, జూలకల్లు మీదుగా గుత్తికొండ బిలం (20 కి.మీ.) చేరుకోవాలి.

# పశ్చిమ కనుమల్లో ఆకుపచ్చ స్వర్గం

అడవి.. మానవ మూలాల్ని మరిచి పోకుండా దాచుకున్న మార్మిక ప్రపంచం. అందు లోకి అడుగు పెడితే.. మానవుల నుంచి మనుషులుగా మారాక.. మరిచిపోయిన ఆ ఆదిమ బంధం మళ్లీ గుర్తుకొస్తుంది. కేరళలోని వయనాడ్‌లో నాలుగు రోజులు అరణ్యవాసం చేస్తే.. ఆ అద్భుత అనుభవం మన సొంతమవుతుంది. అడవుల్లోని ఆకుపచ్చ పరవశం, ప్రకృతి సౌందర్యం, జల గలగలలు, పక్షుల కిలకిలలు.. మలబార్ రుచులు.. మైమరపిస్తాయి. పర్యాటక ప్రియుల కోసం.. వయనాడ్ టూరిజం ఆర్గనైజేషన్ ఏటా మాన్‌సూన్ కార్నివాల్ స్ప్లాష్‌ను నిర్వహిస్తోంది. 'ఆంధ్రజ్యోతి'తో పాటు పలు పత్రికల ప్రతినిధులను అందుకు ఆహ్వానించింది. ఈ బ ృందం వయనాడ్ ప్రాంతంలోని పలు పర్యాటక ప్రదేశాలను తిలకించింది.. నగరంలో బతుకుతుంటే అడవిలో బతుకుతున్న ట్లే ఉంటుంది. అదే, నిజమైన అడవిలోకి వెళితే మనలోకి మనం ప్రయాణిం చిన అనుభూతి కలుగుతుంది. రెండు చోట్లా మనిషి ఏకాకే..! కిక్కిరిసిన జనారణ్యంలోని ఒంటరితనానికీ, ఆకుపచ్చ అరణ్యంలోని ఏకాంతానికీ - బతకడానికీ, జీవించడానికీ ఉన్నంత వ్యత్యాసం కనిపిస్తుంది. ఒకటి.. మనల్ని మనకు కాకుండా చేస్తే, మరొకటి.. మనల్ని మనకు మళ్లీ తిరిగి అప్పగిస్తుంది. అడవి.. ఒక అరోమా థెరపీ! మానసిక ఒత్తిళ్లను కడిగేసి.. కొత్త జీవశక్తిని నింపే ప్రకృతి చికిత్స. ఉత్తర కేరళలోని పశ్చిమ కనుమల్లో పరుచుకున్న ఆకుపచ్చ స్వర్గం 'వయనాడ్' అడవుల్లో విహరించినప్పుడు కలిగిన మధురానుభూతి ఇది. తిరువనంతపురం, అలప్పీ, కొట్టాయం, ఎర్నాకుళం వంటి దక్షిణ కేరళ ప్రాంతాలకు తెలుగువాళ్లు ఎక్కువగా వెళు తుంటారు కానీ, ఉత్తర కేరళను తక్కువ మందే సందర్శిస్తుంటారు. కర్ణాటక, తమిళనాడులకు దగ్గరగా ఉంటుంది కాబట్టి.. ఆ రాష్ట్రాలకు పర్యాటకుల తాకిడి ఎక్కువ. వయనాడ్, కోజికోడ్, మలప్పురం వంటివన్నీ ఉత్తర భాగంలోని పర్యటక ప్రదేశాలు. వీటిలో వయనాడ్ ఎంతో ప్రత్యేకమైనది. ఎటుచూసినా దట్టమైన అడవులు, కొండలు, లోయలు, నదులు, జలపాతాలు, వన్యప్రాణులు, కాఫీ, తేయాకు, మసాలా దినుసుల తోటలు, వక్క చెట్లు, ఆయుర్వేద పంచకర్మ చికిత్స కేంద్రాలు, విలాసవంతమైన రిసార్టులు.. కనువిందు చేస్తాయి. కోజికోడ్ నుంచి 76 కి.మీ. వెళితే.. ఈ ప్రాంతం వస్తుంది. కాలికట్ ఎయిర్‌పోర్టు నుంచి మూడున్నర గంటలు ప్రయాణిస్తే.. ఇక్కడికి చేరుకోవచ్చు. వయనాడ్ పర్వతాలు తమిళనాడులోని మధుమలై, కర్ణాటకలోని బందీపూర్‌ల మీదుగా విస్తరించాయి. మైసూర్, కూర్గ్, ఊటి, బెంగళూరులకు వెళ్లినప్పుడు.. వయనాడ్‌ను సందర్శించవచ్చు.

**యడక్కల్ కేవ్..** ప్రపంచ వారసత్వ సంపదల్లో ఒకటి. వయనాడ్ జిల్లాలోని కల్‌పెట్టా నుంచి పాతిక కిలోమీటర్ల దూరం. సముద్ర మట్టానికి 1200 మీటర్ల ఎత్తులో ఉంటుందీ గుహ. కొండ మీద నాలుగు పెద్ద గుండ్లతో గూడులా ఏర్పడిన ప్రకృతి మాయాజాలం. క్రీ.పూ.ఆరువేల ఏళ్ల క్రితం గిరిజనులకు ఆవాసంగా ఉండేదని చరిత్రకారులు చెబుతున్నారు. గుహ లోపలున్న రాళ్లపై చెక్కిన కుడ్యచిత్రాలు ఇప్పటికీ చెక్కుచెదరలేదు. జంతువు లు, పక్షులు, చక్రాల బండ్లు, అంకెలు, అక్షరాలను రాళ్లపై పొదిగారు. తలపై కిరీటం పెట్టుకున్న ఆదివాసీ నాయకుడి చిత్రం ఉంది. ఈ గుహను 1890లో మలబార్ జిల్లాలో పనిచేసిన పోలీసు అధికారి ఎఫ్.ఫాసెట్ కనుక్కున్నారు. అప్పట్లో ఆయన ఇండియన్ యాంటిక్వరీ అనే జర్నల్‌లో పరిశోధనాత్మక కథనం రాయడంతో వెలుగులోకి వచ్చింది. పర్వతారోహకులు, చరిత్ర ఔత్సాహికులకు ఎంతో నచ్చే ప్రదేశం ఇది. అయితే గుహపైకి చేరుకోవాలంటే కాస్త ప్రయాస పడాలి. గుహపైకి వెళ్లిన తరువాత కింద కనిపించే కొండలు, పచ్చదనం మన అలసటను మాయం చేస్తాయి.

**వైతిరి..** ఇదొక పట్టణం. కొండలు, అడవులు, జలపాతాలు, రిసార్టులకు పెట్టింది పేరు. వైతిరి నుంచి మూడు కిలోమీటర్లు వెళితే.. పోకొట్ అనే నాచురల్ లేక్‌కు చేరుకోవచ్చు. ప్రశాంతమైన వాతావరణం ఉంటుందిక్కడ. బోటు ఎక్కి సరస్సులో విహరించవచ్చు. సమీపంలోని ఆక్వేరియంలో రకరకాల చేపలు చూడ ముచ్చటగా ఉంటాయి. పిల్లలు ఆడుకోవడానికి ప్రత్యేక పార్క్ కూడా ఉంది. ఇక్కడి నుంచి సోచిపారా జలపాతానికీ చేరుకోవచ్చు. వైతిరి విలేజ్ స్టార్ హోటల్‌లో విడిది చేస్తే.. చుట్టుపక్కలున్న ప్రదేశాలన్నీ చుట్టేయొచ్చు. మూడు కిలోమీటర్ల నుంచి వంద కిలోమీటర్ల పరిధిలో కనీసం ఇరవై పర్యటక ప్రదేశాలను చూడొచ్చు. వైతిరి పట్టణం వయనాడ్ పర్యటనకు కేంద్రబిందువు.

**బాణాసుర డ్యామ్...** వయనాడ్ జిల్లాలోని కల్‌పెట్టాకు 21 కి.మీ. దూరంలోని బాణాసుర డ్యామ్‌కు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. దీన్ని 1979లో కబినీ నది మీద నిర్మించారు. కేరళను పాలించిన మహాబలి కొడుకు బాణాసుర పేరునే డ్యామ్‌కు పెట్టారు. పచ్చని కొండల మధ్యన చీలిన పాయల్లో ఒదిగి ఉంటుందీ డ్యామ్. మట్టితో కట్టిన అతి పెద్ద డ్యామ్ ఇదే. ఆసియాలో రెండోది. డ్యామ్‌ను తిలకించిన తరువాత శ్రీ అయ్యప్ప మందిర్, శ్రీ నాథ్ మందిర్, నిరూర్ శివ మందిర్ వంటి ఆలయాలను దర్శించవచ్చు. కల్‌పెట్టా మీదుగా వెళ్లే వాళ్లు.. ఎనిమిది కిలోమీటర్ల దూరంలోని చెంబ్రాపీక్‌కు కూడా వెళ్లొచ్చు. మెప్పడి పట్టణం నుంచి వెళితే చాలా దగ్గర. వయనాడ్ జిల్లాలోనే అత్యంత ఎత్తయిన ప్రదేశం చెంబ్రా. సముద్ర మట్టానికి సుమారు 2,100 మీటర్ల ఎత్తులో ఉంటుంది. పర్వతారోహకులు ఉత్సాహంతో వస్తుంటారిక్కడికి. మెప్పడికి సమీపంలోని మరొక పర్యాటక ప్రదేశం.. సోచిపార జలపాతం. మూడు పాయలుగా అలరించే జలపాతం పర్యాటక అనుభూతిని రెట్టింపు చేస్తుంది.

